RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :316 శుక్రవారం , మార్చి 13, 2026, పేజీలు -20 వెల :5/-

# హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** నెట్‌ఫ్లిక్స్‌ను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుందని, తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. హైటెక్‌సిటీలోని నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం నుంచే తనకు సినిమాలు అంటే ఇష్టం ఇష్టమన్నారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ నగరానికి వచ్చినట్లే అని సీఎం వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్‌తో తన కల నిజం కాబోతోందని వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ విస్తరణకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఫోర్త్‌సిటీని నిర్మిస్తున్నామని నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు కావాల్సిన భూమిని ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సిద్ధంగా - మిగతా2లో

# గ్యాస్ కొరత పై విపక్షాల ఆందోళన

## పార్లమెంటు నుంచి బయటకు చేరిన నిరసనలు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** 'మోడీజి –ఎల్‌పిజి' అంటూ ప్రతిపక్షాలు గురువారం పార్లమెంటు ఎదుట ఆందోళన చేపట్టారు. కమరిషయల్ ఎల్‌పిజి సిలిండర్ల కొరతపై మోడీ ప్రభుత్వం సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, ఎసి సహా పలువురు ఎంపిలు మకరద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. 'నామ్ నరేందర్, కామ్ సరెండర్', 'మోడీజి, ఎల్‌పిజి' అంటూ నినాదాలు చేశారు. ప్రియాంక వాద్రా గాంధీ సహా పలువురు మహిళా ఎంపిలు ఇటుకల పొయ్యిలను ప్రదర్శించారు. ప్రధాని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. - మిగతా2లో


# బిఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు క్లోజ్

## తదుపరి విచారణ అవసరం లేదని వ్యాఖ్య



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ ఎట్టకేలకు ముగిసింది. రాష్ట్ర రాజకీయాల్లో కొన్నిరోజులుగా తీవ్ర కలకలం రేపిన ఈ కేసు విచారణను గురువారం నాడు సుప్రీంకోర్టు ముగించింది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల పై నిర్ణీత గడువులోగా - మిగతా2లో

# నిరసనను లెక్క చేయని అమెరికా అధ్యక్షుడు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎడాపెడా విధించిన సుంకాలు చెల్లవంటూ అగ్రరాజ్య సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన క్రమంలో ట్రంప్ కొత్త ఎత్తులు వేస్తున్నారు. యుద్ధంతో దేశీయంగా తీవ్ర నిరసనలు వస్తున్నా లెక్క చేయడం లేదు. ఇతర దేశాల పై ఎలాగైనా టారిఫ్‌లు వసూలు చేయాలని కంకణం - మిగతా2లో

# యాదాద్రీశుడిని దర్శించుకున్న గవర్నర్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** యాదగిరిగుట్టలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని తెలంగాణ నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దర్శించుకున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం కోసం గురువారం ఉదయం - మిగతా2లో

# తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత వాస్తవమేనని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యం సరఫరా అవుతున్న వంట గ్యాస్ - మిగతా2లో

# గ్యాస్ కొరత పై కేంద్రం జోక్యం చేసుకోవాలి

## బ్లాక్ మార్కెట్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** దేశంలో వాణిజ్య, గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ల తీవ్ర కొరత ఏర్పడిందని, ఈ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన గురువారం కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి ఒక లేఖ రాశారు. - మిగతా2లో

# తెలంగాణలో ఒంటిపూట బడులు ఈ నెల 15 నుంచి కొత్త వేళలు

## ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు తరగతులు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల పనివేళల్లో మార్పులు చేసింది. ఈ నెల 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులు (హాఫ్‌డే స్కూల్స్) నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు విద్యాశాఖ డైరెక్టర్ - మిగతా2లో

# ఉద్యోగం వచ్చేవరకు భార్యకు చేదోడువాదోడు

## భార్య వేధింపులు తట్టుకోలేక వ్యక్తి ఆత్మహత్య



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** భార్య వేధింపులు తాళలేక భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం సృష్టించింది. నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మీనగర్‌కు చెందిన నగెల్లి శ్రీనివాస్(41) ఓ ప్రైవేట్ ఉద్యోగి. - మిగతా2లో

# గ్యాస్ కొరతతో హోటళ్లు మూత



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** వంటగ్యాస్ కొరత హోటల్ పరిశ్రమను అతలాకుతలం చేస్తోంది. ఇక్కడ హాస్టళ్లో ఉంటూ చదువుకుంటున్న వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్య దుర్భర పరిస్థితి నెలకొంది. అలాగే హోటల పరిశ్రమపై ఆధారపడ్డ నిరుద్యోగులు కూడా ఆందోళన చెందుతున్నారు. మహానగరంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోయింది. వంటగ్యాస్ సిలిండర్ల సమస్య - మిగతా2లో

# హైదరాబాద్‌లో 2,500 కిలోల కల్తీ పెరుగు స్వాధీనం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** గత కొన్నిరోజులుగా కల్తీ నెయ్యి గురించి మనం వార్తలు వింటున్నాం. ఇటీవల హైదరాబాద్‌లో పెద్ద మొత్తంలో కల్తీ నెయ్యి పట్టుబడింది. తాజాగా, అధికారులు కల్తీ పెరుగును కూడా పట్టుకున్నారు. హైదరాబాద్ నగరంలోని అంబర్‌పేట పోలీస్ స్టేషన్ - మిగతా2లో

## హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో

-మొదటిపేజీ తరువాయి

నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి డి. శ్రీధర్‌బాబు, సినీనటుడు రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ సీఈఓ జెఫ్ షాపిరో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. తనకు సినిమాలపైన ఆసక్తి ఉందని.. తన బాల్యం నుంచి ఇప్పటి వరకు చిత్రరంగంలో అనేక మార్పులు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బాహుబలి, కల్కి, ఆర్‌ఆర్‌ఆర్, అరుంధతి వంటి అత్యున్నత సాంకేతికతతో కూడిన సినిమాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. చెన్నైలో ఉన్న తెలుగు సినిమా రంగాన్ని నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు హైదరాబాద్‌కు తీసుకువచ్చారని గుర్తు చేశారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లేనని పేర్కొ న్నారు. తమ దృష్టి హాలీవుడ్‌పైనేనని తాను గతంలోనే చెప్పానని ప్రస్తావిం చారు. ప్రపంచంలోని 500 పెద్ద కంపెనీలను తెలంగాణకు తీసుకురావడానికి తాము ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో మీ పెట్టుబడికి పూర్తి రక్షణ ఉంటుందని తమ రాష్ట్రం అంటేనే వ్యాపారమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## గ్యాస్ కొరత పై విపక్షాల ఆందోళన

-మొదటిపేజీ తరువాయి

పశ్చిమాసియా పరిస్థితులు, భారత్‌పై దాని ప్రభావంపై పూర్తి స్థాయిలో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రధాని మోడీపై విరుచుకుపడ్డారు. ఎల్‌పిజి కొరతపై ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రధాని పేర్కొన్నారని, కానీ 'పూర్తి భిన్నమైన కారణాల'తో ఆయన తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఎద్దేవా చేశారు. ఎప్‌స్టీపిన్ ÷ల్స్, అదానీ కేసులపై ప్రధాని ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. పార్లమెంటుకు వచ్చేందుకు కూడా మోడీ భయపడుతున్నారని, బుధవారం పార్లమెంటులో ఆయన కుర్చీ ఖాళీగా ఉండటం అందరం చూశామని అన్నారు. ప్రజలకు ఆందోళన చెందవద్దని చెబుతున్నారని, కానీ ఆయన ఆందోళనకు గురువుతన్నారన్నది స్పష్టమౌతోందని అన్నారు. గ్యాస్‌పై అబద్దాలాడుతున్న మోదీ సర్కారుగ్యాస్ కొరత విషయంలో కేంద్రం తీరుపై కాంగ్రెస్ మండిపడింది. వాస్తవాన్ని ప్రజలకు చెప్పకుండా మోదీ సర్కారు అబద్ధమాడుతోందని కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. ఎల్‌పీజీ కొరతపై సభలో చర్చకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సభ్యులు పార్లమెంటు ముందు ప్రదర్శన నిర్వహించారు.

## యాదాద్రీశుడిని దర్శించుకున్న గవర్నర్

-మొదటిపేజీ తరువాయి

యాదగిరిగుట్టకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామి అమ్మవార్లకు గవర్నర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఆ తర్వాత వారికి ఆలయ ఈవో భవానీ శంకర్ స్వామివారి జ్ఞాపికతోపాటు ప్రసాదాన్ని అందజేశారు. గవర్నర్ రాక సందర్భంగా యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ లోక్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్‌గా ప్రతాప్ శుక్లా చేత తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం చేయించిన సంగతి తెలిసిందే.

## తెలంగాణలో ఒంటిపూట బడులు.. ఈ నెల 15 నుంచి కొత్త వేళలు

-మొదటిపేజీ తరువాయి

ఈ నెల 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులు (హాఫ్‌డే స్కూల్స్) నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు విద్యాశాఖ డైరెక్టర్ ఇ. నవీన్ నికోలస్ ఇవాళ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాల ప్రకారం ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు ఒంటిపూట విధానంలోనే నడుస్తాయి. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్స్ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మాత్రమే పనిచేస్తాయి. తరగతులు ముగిసిన వెంటనే మధ్యాహ్నం 12:30 గంటలకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తారు. అయితే, పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు యథావిధిగా కొనసాగుతాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అలాగే, పదో తరగతి పరీక్షా కేంద్రాలుగా ఉన్న పాఠశాలలు పరీక్షలు జరిగే రోజుల్లో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేయాల్సి ఉంటుంది.

## ఉద్యోగం వచ్చేవరకు భార్యకు చేదోడువాదోడు

-మొదటిపేజీ తరువాయి

అతని స్వగ్రామం మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపూర్. శ్రీనివాస్ 2012లో జ్యోతిని పెళ్లి చేసుకున్నాడు. ఈ దంపతులకు ఓ కుమారుడు ఉన్నాడు. భార్య గ్రూప్స్ పరీక్షలకు ప్రీపేర్ అయ్యేందుకు భర్త శ్రీనివాస్ చాలా హెల్ప్ చేశాడు. భర్త సహాయంతో జ్యోతి గ్రూప్స్‌లో విజయం సాధించి ఎక్సైజ్ సీఐగా నియమితులయ్యింది. ఉద్యోగం వచ్చిన తర్వాత భర్తను దూరం పెట్టడం స్టార్ట్ చేసింది. అంతే కాదు.. భర్తపై వరకట్నం వేధింపులు, విడాకుల కేసులు పెట్టింది. వేధింపులకు పాల్పడటంతో శ్రీనివాస్ తట్టుకోలేక పోయాడు. తీవ్ర మనస్తాపానికి గురై మంగళవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. 'భార్య వేధింపులు, కేసుల కారణంగా ఆత్మహత్య చేసుకుంటున్నాను' అని సూసైడ్ నోట్ రాశాడు. శ్రీనివాస్ సోదరుడు శివకృష్ణ ఇంటికి వచ్చి చూడగా అతను మృతిచెందినట్లు గుర్తించాడు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. సోదరుడి ఫిర్యాదు మేరకు శ్రీనివాస్ భార్య జ్యోతి సహా మరో 10 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## హైదరాబాద్‌లో 2,500 కిలోల కల్తీ పెరుగు స్వాధీనం

-మొదటిపేజీ తరువాయి

2,500 కిలోల కల్తీ పెరుగును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పాలలో కాస్టిక్ సోడాను వినియోగించి ఈ కల్తీ పెరుగును తయారు చేస్తున్నట్లు తనిఖీల్లో అధికారులు గుర్తించారు. అంబర్‌పేట పోలీసులు, ఖైరతాబాద్ టాస్క్‌ఫోర్స్, జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు కలిసి తనిఖీలు చేపట్టారు. శాంపిళ్లను పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించారు. వేడి పాలలో కాస్టిక్ సోడాను వేస్తే అది పెరుగుగా మారుతుంది. ఈ పెరుగును తింటే అనారోగ్యానికి గురవుతారని సంబంధిత అధికారులు వెల్లడించారు. కల్తీ పెరుగు గురించి సమాచారం రాగానే అధికారులు గోడౌన్‌పై దాడి చేశారు. ఈ పెరుగును వివిధ హోటళ్లు, ఫంక్షన్‌లకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.

# బిఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు క్లోజ్

-మొదటిపేజీ తరువాయి

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల పై నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని చెప్పినా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ గురువారం విచారణకు రాగా విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై సుదీర్ఘ విచారణ అనంతరం ఉన్నత న్యాయస్థానం తుది తీర్పు వెలువరించింది . ఈ కేసును జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించగా.. స్పీకర్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ ఇప్పటికే విచారణ జరిపి, తగిన నిర్ణయం తీసుకున్నారని ఆయన కోర్టుకు వివరించారు. దీంతో ఈ సమస్య సభాపతి కార్యాలయంలోనే ముగిసిందన్నారు. సింఘ్వీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ వ్యవహారంపై స్పీకర్ ఇప్పటికే తుది నిర్ణయం తీసుకున్నందున విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని భావించింది. దీంతో కోర్టు విచారణ ముగిసినట్లేనని వెల్లడించింది. స్పీకర్ ఆదేశాలను రెండు రోజుల్లో అధికారికంగా ప్రచురించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఆ తరువాత పిటిషనర్లకు కావాల్సిన డాక్యుమెంట్లను కూడా నాలుగు రోజుల్లో అందజేయాలని సూచించింది. దీంతో 10 మంది ఎమ్మెల్యేలకు సభాపతి క్లీన్ చిట్ ఇచ్చినట్లైంది. ఈ వ్యవహారంలో పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఊరట దక్కింది. అయితే పోరాడిన బిఆర్ఎస్‌కు మాత్రం న్యాయం దక్కలేదని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. స్పీకర్ తీర్పుపై ఇప్టపికే బిఆర్ఎస్ తన నిరసన తెలియచేసింది. స్పీకర్ తీర్పును సవాల్ చేస్తామన్న బిజెపికి కూడా ఈ తీర్పుతో ఇక అవకాశం లేనట్లుగానే భావించాలి.

# నిరసనను లెక్క చేయని అమెరికా అధ్యక్షుడు

-మొదటిపేజీ తరువాయి

ఇందుకోసం కొత్తదారులు వెతుకుతున్నారు. తాజాగా 'సెక్షన్ 301' ఆయుధాన్ని బయటకు తీశారు. దీనికింద భారత్, చైనా సహా 16 వాణిజ్య భాగస్వామ్య దేశాలపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ మేరకు అమెరికా వాణిజ్య శాఖ ప్రతినిధి జెమిసన్ గ్రీర్ కీలక ప్రకటన చేశారు. 1974 వాణిజ్య చట్టంలోని సెక్షన్ 301 కింద.. భారత్, చైనా, యూరోపియన్ యూనియన్, సింగపూర్, స్విట్జర్లాండ్, నార్వే, ఇండోనేసియా, మలేసియా, కాంబోడియా, థాయ్‌లాండ్, దక్షిణ కొరియా, వియత్నాం, తైవాన్, బంగ్లాదేశ్, మెక్సికో, జపాన్ దేశాలపై ఈ దర్యాప్తు జరగనుందని గ్రీర్ వెల్లడించారు. కాగా.. ఈ జాబితాలో కెనడా లేకపోవడం గమనార్హం. ఇతర దేశాలు అనుసరిస్తున్న అన్యాయమైన వాణిజ్య విధానాలను సవాలు చేసేందుకు అమెరికాకు ఉన్న శక్తిమంతమైన ఆయుధమే ఈ సెక్షన్ 301. తమ వాణిజ్య భాగస్వాములు అనుసరిస్తున్న ట్రేడ్ పాలసీలు అమెరికా వ్యాపారాలు, ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నాయా? అనేదానిపై ఈ చట్టం కింద అమెరికా దర్యాప్తు చేసేందుకు వీలు లభిస్తుంది. ఒకసారి దర్యాప్తు ప్రారంభించిన తర్వాత.. అన్యాయమైన వాణిజ్య విధానాలపై అగ్రరాజ్యం సాక్ష్యాలను సేకరించే పనిలో ఉంటుంది. ఏదైనా దేశం తమకు నష్టం కలిగించేలా ట్రేడ్ పాలసీలను అనుసరిస్తుందని తేలితే.. ప్రపంచ వాణిజ్య సంస్థ అనుమతి లేకుండానే ఆ దేశంపై ఏకపక్షంగా చర్యలు తీసుకునేందుకు ఈ చట్టం కింద అధికారం ఉంటుంది. అలాంటి దేశాలపై చట్టబద్ధంగా భారీ సుంకాలు విధించడం లేదా ప్రతీకార చర్యలు తీసుకునేందుకు అమెరికాకు మార్గం లభిస్తుంది. చైనా లాంటి ప్రత్యర్థులతో పాటు భారత్ వంటి మిత్రపక్షాల పైనా అమెరికా ఈ దర్యాప్తు చేపట్టడం చర్చకు దారితీసింది. భారత్‌లోని కొన్ని వాణిజ్య విధానాల వల్ల మన మార్కెట్లపై అమెరికాకు పరిమితులు ఉంటున్నాయని చాలాకాలంగా అగ్రరాజ్యం ఆందోళన వ్యక్తంచేస్తోంది. కొన్ని ఉత్పత్తులపై భారత్ అమలుచేస్తోన్న అధిక సుంకాలు, స్థానిక తయారీ, డేటా స్టోరేజీ, టెక్నాలజీ నిబంధనలు వంటివాటిపై అమెరికా అభ్యంతరాలు తెలుపుతోంది. ఈ అంశాల పైనే కొన్నేళ్లుగా ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. అయితే, తాజా దర్యాప్తుతో భారత్‌పై వెంటనే పెనాల్టీలు పడే అవకాశం లేనప్పటికీ.. భవిష్యత్తులో కొన్ని రంగాలపై ఇది ప్రతికూల ప్రభావం చూపించే ప్రమాదం ఉంది. దీంతో ఆయా రంగాల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో నిత్యం సరఫరా అవుతున్న వంట గ్యాస్ సిలిండర్లలో దాదాపు 86 శాతం డొమెస్టిక్ కనెక్షన్లేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే మిగిలిన 14 శాతం మాత్రమే కమర్షియల్ అని వివరించారు. ప్రస్తుతానికి డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి కొరత లేదని తమ శాఖ అధికారులు వెల్లడించారని చెప్పారు. కానీ కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నది వాస్తవమని తెలిపారు. రాష్ట్రంలో వంట గ్యాస్ తాజా పరిస్థితిపై చర్చించేందుకే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు, చమురు కంపెనీల ప్రతినిధులతో శుక్రవారం సమీక్షిస్తామని మంత్రి ఉత్తమ్ వివరించారు. రాష్ట్రంలో రోజూ ఎన్ని కమర్షియల్ సిలిండర్లు అవసరం, సరఫరా ఏ మేరకు ఉంది, గ్యాస్ కొరతకు గల కారణాలు, అందుకు అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలతోపాటు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టేందుకున్న మార్గాలన్నింటిపై చర్చించనున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. అలాగే పూర్తి వివరాలతో రావాలని ఆయిల్ కంపెనీల ప్రతినిధులతోపాటు అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. పరిస్థితి చేయి దాటి పోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.రో వైపు.. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు కొనసాగుతోంది. దీని ప్రభావంతో దేశవ్యాప్తంగా గ్యాస్, చమురుకు తీవ్ర కొరత ఏర్పడింది. గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కేంద్రం చెబుతున్నప్పటికీ.. వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తి భిన్నంగా ఉంది. తెలంగాణలో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దాంతో హోటళ్లు, హాస్టల్స్, మెస్‌లకు అవసరమైన మేర కమర్షియల్ సిలిండర్ల సరఫరా లేకపోవడంతో నగరంలో చాలా ప్రాంతాల్లో అవి మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందుకోసం శుక్రవారం వివిధ శాఖల ఉన్నతాధికారులతో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు.

# గ్యాస్ కొరత పై కేంద్రం జోక్యం చేసుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

ఎల్పీజీ సరఫరాలో అంతరాయం కారణంగా హోటళ్లు, తినుబండారాలు, పీజీ హాస్టళు ,, చిన్న ఆహార వ్యాపారాలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని కేటీఆర్ తన లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. సరఫరాను వెంటనే పునరుద్ధరించకపోతే, వేలాది సంస్థలు మూతపడే ప్రమాదం ఉందని, వాటిపై ఆధారపడిన లక్షలాది మంది కార్మికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు కేటీఆర్ కేంద్రానికి కొన్ని కీలక సూచనలు చేశారు. చిన్న వ్యాపారులకు ప్రాధాన్యతనిచ్చేలా ఎల్పీజీ కేటాయింపుల విధానాన్ని ప్రవేశపెట్టాలని సూచించారు. జిల్లాల వారీగా సిలిండర్ల లభ్యతపై పారదర్శక సమాచారం కోసం రియల్-టైమ్ పబ్లిక్ డ్యాష్‌బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. సంక్షోభ సమయంలో చిన్న వ్యాపారులపై అదనపు భారం పడకుండా వాణిజ్య సిలిండర్ల ధరల పెరుగుదలను తాత్కాలికంగా నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. గృహ వినియోగ సిలిండర్లను అక్రమంగా వాణిజ్య అవసరాలకు మళ్లించి, అధిక ధరలకు విక్రయించే బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఐటీ కారిడార్ ప్రాంతాల్లోని పీజీ హాస్టళ్లను ప్రత్యేక కేటగిరీగా గుర్తించి, అంతరాయం లేని సరఫరాను అందించాలని కోరారు. అలాగే, గ్యాస్ ఆధారిత శ్మశానవాటికలను అత్యవసర సేవలుగా వర్గీకరించి, వాటి కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా చూడాలని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. ఇది లక్షలాది మంది జీవితాలను ప్రభావితం చేసే తీవ్రమైన సమస్య అని, వెంటనే స్పందించి సరఫరాను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# గ్యాస్ కొరతతో హోటళ్లు మూత

-మొదటిపేజీ తరువాయి

వంటగ్యాస్ సిలిండర్ల సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కె. శ్రీనివాస్ తెలిపారు. సిలిండర్లను అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయిల్ కంపెనీలకు ఆదేశాలు జారీ చేశామని, ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. నెలకు ఒక సిలిండర్ బుకింగ్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పశ్చిమాసియా యుద్ధం పీజీ యజమానుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ఓవైపు గ్యాస్ కొరతతో నగరంలోని పలు హోటళ్లను తాత్కాలికంగా మూసేస్తుంటే, మరోవైపు హాస్టళ్ల నిర్వహణపై యజమానులు మల్లగుల్లాలుపడుతున్నారు. కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా బుధవారం నుంచి నగరంలో దాదాపుగా ఆగిపోవడంతో హాస్టళ్ల నిర్వహణ కష్టంగా మారింది.గ్యాస్ వినియోగం ఎక్కువ అయ్యే దోసె, పూరీ, చపాతీ వంటకాలను తాత్కాలికంగా అన్ని హాస్టళ్లలో నిలిపివేసినట్లు సమాచారం. గ్యాస్ కొరత తీరేవరకు అన్నం, సాంబారు, కూరతో సాధారణ భోజనాన్ని మాత్రమే అందించగలమని ఐటీకారిడార్‌లోని హాస్టల్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం ప్రకటించారు. చికెన్, కోడిగుడ్డుకూర, వేపుళ్ల వంటి అదనపు వంటలను నిలుపుదలచేస్తున్నట్లు తెలిపారు. టీ, కాఫీ లాంటివాటిని అందించలేమని వెల్లడిస్తున్నారు. గ్రేటర్ పరిధిలో మూడు, నాలుగు రోజులుగా సిలిండర్ల బుకింగ్ కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. సర్వర్ డౌన్‌తో బుకింగ్ కావడం లేదంటున్నారు. వాట్సాప్ ద్వారా బుక్ చేసుకునే అవకాశం ఉన్నా కావడం లేదంటున్నారు.ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని బావర్చి హోటల్‌ను బుధవారం మూసేశారు. గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగానే మూసేసిన్నట్లుగా తెలిసింది. ప్రముఖ ప్యారడైజ్ హోటల్స్ అన్ని బ్రాంచీలలో టీ అమ్మకాలను నిలిపివేశారు. ఐటీసీ సంస్థ కూడా వివిధ ప్రాంతాల్లో గల సంస్థ హోటల్స్‌లో గ్యాస్ కొరత కారణంగా లంచ్, డిన్నర్ ఉండదని ప్రకటించింది. ఒకవేళ దొరికినా కొన్ని ప్రాంతాల్లో రూ. 4 వేలకు, మరికొన్ని ప్రాంతాల్లో రూ. 3,500కు విక్రయిస్తున్నారు. 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర సాధారణంగా రూ.2105ల వరకు ఉంది. బుధవారం నుంచి కమర్షియల్ సిలిండర్ల సరఫరా పూర్తిగా బంద్ అయింది. పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో కూడా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను నిలిపివేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఇదే తరహా పరిస్థితులు నెలకొన్నాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా లేకపోవడం, మార్కెట్‌లో అధిక ధర ఉండడంతో కొనుగోలు చేయలేక పలు హోటల్స్ మూత పడుతున్నాయి. సిలిండర్ కొరతతో హోటల్స్ మూసేస్తున్నట్లు యజమానులు ప్రకటించారు. అవసరమైతే అవసరమైతే కట్టెల పొయ్యి మీద వంట చేస్తామని చెప్పారు. ఇక పలు ప్రాంతాల్లో టిఫిన్ సెంటర్‌లో కమర్షియల్ సిలిండర్ సరఫరా లేకపోవడంతో హోటల్ మూసివేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టిఫిన్ సెంటర్ బందు చేసుకోవాల్సి వస్తదేమోనని ఆందోళన చెందారు. అఫ్జల్‌గంజ్, బేగంబజార్‌లో కొన్ని టిఫిన్ సెంటర్లలో గ్యాస్ లేకపోవడంతో మూసేస్తున్నారు. వేల రూపాయలు పెట్టి సిలిండర్ కొనుగోలు చేసి వ్యాపారం ఎలా చేస్తామని చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ కొరతతో పలు ప్రాంతాల్లో బిర్యానీ సెంటర్లు మూతపడ్డాయి. పలు ప్రాంతాల్లో వాణిజ్య అవసరాలకు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు దొరక్కపోవడంతో టీ షాపులు, బండి వ్యాపారులు, టిఫిన్ సెంటర్ల నిర్వహకులు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాడుతున్నారు. కొందరూ గృహ వినియోగదారులు 14కిలోల గ్యాస్ సిలిండర్‌ను రూ.1800ల వరకు అమ్ముతున్నారు. గ్యాస్ సిలిండర్ల కొరతతో హోటళ్లు మూతపడుతున్నాయి. గృహావసరాల సిలిండర్ల సరఫరా తగ్గింది. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.అయితే రూ.5 భోజనానికి ఇబ్బంది ఉండదని జీహెచ్ఎంసీ వర్గాలు చెబుతున్నాయి.విద్యుత్‌తో నడిచే యంత్రాలతో భోజనం తయారు చేస్తున్న దృష్ట్యా గ్యాస్ కొరత ప్రభావం తయారీపై ఉండబోదని జీహెచ్ఎంసీ అధికారి ఒకరు తెలిపారు. సిలిండర్లకు ప్రత్యామ్నాయ మర్గాలను నిర్వాహకులు ఆన్వేషిస్తున్నారని అమీర్‌పేట హాస్టళ్ల అసోసియేషన్ అధ్యక్షుడు రాజారావు చెబుతున్నారు. బుధవారం అమీర్‌పేట ప్రాంతంలోని హాస్టల్ నిర్వాహకులు 120కుపైగా ఎలక్ట్రికల్ స్టౌలు కొనుగోలు చేసినట్లు సమాచారం. కొందరు కట్టెల పొయ్యి ఏర్పాటుచేసుకున్నారని దుర్గానగర్ హాస్టళ్ల అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ చెప్పారు. నిర్వహణ విషయంలో తాత్కాలిక నిబంధనలు రూపొందించి అమలుచేస్తున్నారు.

# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై ఫోటో ఎగ్జిబిషన్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 12 మార్చి

గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో డిపిఆర్ఓ కే రామచంద్ర రాజు, ఏపీఆర్ఓ బాబు, డిపిఆర్ఓ సిబ్బందితో కలిసి ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ , జిల్లా అధికారులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను వారు పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించేలా ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం పట్ల డిపిఆర్ఓ రామచంద్ర రాజు,ఏపీఆర్ఓ బాబు, ఫోటోగ్రాఫర్ ప్రదీప్ ను, సమాచార శాఖ సిబ్బంది నీ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో



అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, నోడల్ అధికారి శ్రీనివాస్ , సంబంధించిన ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

కొత్తగూడెం ఆర్‌సి, మార్చి 12 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఈ నెల మార్చి 28న (శనివారం) అన్ని కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్‌తో కలిసి గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కక్షిదారులు తమ పెండింగ్‌లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక మంచి అవకాశమని తెలిపారు. లోక్ అదాలత్‌లో రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు (ఎన్ఐ యాక్ట్), బ్యాంకు రికవరీ కేసులు, మోటార్ వాహన ప్రమాద నష్టపరిహార కేసులు (ఎంవీఓపీ), వివాహ సంబంధిత వివాదాలు, ఆస్తి పంపకాల వివాదాలు, అద్దె వివాదాలు, ఇతర సివిల్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఈ-చలాన్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, చిన్న దొంగతనం కేసులు, టెలిఫోన్ కేసులు, మనోవర్తి కేసులు, కొట్టుకున్న కేసులు తదితరాలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా తక్షణమే తుది తీర్పు లభిస్తుందని చెప్పారు. ఇక్కడ గెలుపోటములు ఉండవని, ఇరుపక్షాల అంగీకారంతోనే నిర్ణయం జరుగుతుందని పేర్కొన్నారు. లోక్ అదాలత్‌లో వచ్చిన తీర్పుపై మళ్లీ అప్పీల్‌కు



వెళ్లే అవకాశం ఉండదని వివరించారు. జిల్లాలోని కక్షిదారులు, ప్రతివాదులు తమ న్యాయవాదుల ద్వారా లేదా నేరుగా సంబంధిత కోర్టులను సంప్రదించి తమ కేసులను లోక్ అదాలత్ జాబితాలో చేర్చుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమయం, ఖర్చు ఆదా చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోరారు.

# ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలి





- ప్రభుత్వ పథకాల పై అవగాహన కలిగిఉండాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 12 మార్చి

ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్లకు, కౌన్సిలర్లకు, సర్పంచులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నోడల్ అధికారి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలంచేసి , తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయ హే.. తో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. పట్టణ ,గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక బృహత్కర కార్యక్రమం ఇది అని అన్నారు. గ్రామ సర్పంచులు గ్రామం నాది అనే స్వభావాన్ని కలిగి ఉండాలన్నారు. 99 రోజుల్లో అనేక కార్యక్రమాల చేపడుతునట్లు చెప్పారు. సుబిక్షమైన పట్టణ ,పల్లెల కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ..ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల అబివృద్ధి , ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం నిరతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, జీరో విద్యుత్, సన్నబియ్యం, మెడికల్ కాలేజీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం లాంటి అనేక పథకాలు చేపట్టామన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలను తీర్చి, పథకాలు ముందుకు తీసుకెళ్లాలన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ. శాంతి భద్రతను కాపాడాలని, రోడ్డు ప్రమాదాల వల్ల రోజు రోజుకు మరణాల సంఖ్య పెరుగుతుందని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి,డ్రగ్స్,సైబర్ క్రైమ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నోడల్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పట్టణ,గ్రామీణ ప్రజా ప్రతినిధుల పదవి చిన్నదైన బాధ్యత పెద్దదన్నారు.పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా అవసరాలను తీర్చాలన్నారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజల సమస్యలను గుర్తించి, పరిష్కారం చూపించాలన్నారు. అంతకు ముందు సమాచార పౌర సంబంధాల శాఖ మెదక్ జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల ఫోటోల ఎగ్జిబిషన్ ను అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తిలకించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆధ్వర్యంలో గీసుకొండ ప్రాథమిక పాఠశాలకు 2లక్షల రూపాయల విలువైన 40 డ్యుయల్ డెస్క్‌ల అందజేత



పరకాల/గీసుకొండ/మార్చి 12 తెలంగాణ పత్రిక

గీసుకొండ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం, గీసుకొండ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ ప్రత్యేక చొరవతో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ వారు, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డెక్కన్ వారి సహకారంతో రూ 2 లక్షల రూపాయలు వెచ్చించి, 40 డ్యుయల్ డెస్క్ ( బెంచీలను) అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ నమ్రత అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశంలో రోటరీ క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.



## కల్దుర్కి గ్రామంలో చెట్ల నరికివేత పై గ్రామస్తుల ఆగ్రహం

తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండల. మార్చ్ 12..



నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఉన్న చెట్లను నరికివేయడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎన్నాళ్లుగానో నీడనిచ్చే చెట్లను నరికివేయడం సరికాదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని యువత ఈ విషయంపై ఫారెస్ట్ రేంజ్ అధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ ఆయన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్యాలయం ముందు ఉన్న చెట్లు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేవని, వాటిని నరికివేయడం వల్ల గ్రామస్తులకు ఇబ్బందులు కలుగుతున్నాయని చెబుతున్నారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెట్ల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మంజీరా నుంచి రాత్రి సమయంలోఅక్రమ ఇసుక రవాణా

- కంద్గావ్ శివారులో డంపింగ్..



తెలంగాణ పత్రిక ప్రేస్ రిపోర్టర్ మోహన్ భోదన్ మండలం. మార్చి 12..

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోనీ ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. మంజీరా నది నుండి పలువురు అక్రమార్కులు ఇష్టారాజ్యంగా ఇసుకను తోడేస్తున్నారు.కంద్గావ్ గ్రామ శివారులోని ఇరిగేషన్ ట్యాంక్ వద్ద రాత్రి వేళల్లో మంజీరా నది నుంచి అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.మాఫియాదారులు నది నుంచి ఇసుకను తోడి డంపు చేసి, అనంతరం రాత్రివేళల్లో టిప్పర్ల ద్వారా మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటే దాడులు చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని,ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## దోమల నివరణకై కండగవ్ గ్రామ సర్పంచ్ హంచ్ గుడే సునీత ముందస్తు చర్యలు...



తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం మార్చి 12..

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం కంద్గావ్ గ్రామంలో దోమల నివారణ కొరకు సర్పంచ్ హాంచు గూడే సునీత దోమల మందు పిచుకారి చేయించారు. దోమల వల్ల వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యల్లో భాగంగా దోమల మందు పిచికారి చేయించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవలన్నారు. మురికి నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని అన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ




కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చ్ 12

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోతారం గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాన్లు మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు 2016-17 పదవ తరగతి విద్యార్థులు నిర్వహించడం జరిగింది విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరుకున్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ పరీక్షలు బాగా రాసి పాఠశాలకి మంచి పేరును తీసుకురావాలని విద్యార్థులకు తగుసూచనలు చేశారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపూర్ గ్రామంలో నిర్వహించిన బాల్య వివాహ ప్లాస్టిక్ నివారణ కార్యక్రమం




చేగుంట మార్చి 12 (తెలంగాణ పత్రిక)

చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో ఈరోజు గ్రామ సర్పంచ్ నిర్వహించిన కార్యక్రమాలు గ్రామంలో ప్లాస్టిక్ నివారణ కొరకు కిరాణా షాపుల యజమానులతో అవగాహన సదస్సు మరియు బాల్య వివాహాల కొరకు వయస్సు లేకుండా వివాహాలు చేయడం కూడ నేరం మరియు ఇట్టి ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోమల జ్యోతి రాంరెడ్డి ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్. కార్యదర్శి చంద్రశేఖర్ వార్డు సభ్యులు. వడ్ల రాజు. గుండమైన నవీన్.చాకలి శ్యామల. మరియు చంటి డాక్టర్. నీల బిక్షపతి.కుమ్మరి రాజు. గుర్రాల రాజు. సతీష్ గౌడ్.వినోద్.మోయ రాజు. కొట్టురి శ్రీనివాస్.గుర్రాల గణేష్. రంగారెడ్డి మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దీక్షిత్ గ్యాస్ ఏజెన్సీ నిర్లక్ష్యం బాధితుల అండగా బి ఆర్ ఎస్ కౌన్సిలర్లు...



తెలంగాణ పత్రిక ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం మార్చి 12..

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని దీక్షిత్ గ్యాస్ ఏజెన్సీల నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు గ్యాస్ సిలిండర్ల కోసం సుమారు ముడు గంటల నుండి ప్రజలు ఎదురుచూస్తున్నారు ఇందులో వేచి చూసి దీక్షిత్ గ్యాస్ ఏజెన్సీ వారు కనీసం టెంట్ కూడా వేయించలేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు అదే సమయంలో అటుగా వెళుతున్న బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు షేర్ బాబా గుమ్మల అశోక్ రెడ్డిలు అక్కడికి చేరుకొని వినియోగదారుల కష్టాలను చూసి చలించి పోయారు వెంటనే ఏజెన్సీ వారితో మాట్లాడి ఎండలో ఉన్నా ప్రజల కోసం స్వయంగా టెంట్ వేయించి సమస్యను పరిష్కరించారు ఏజెన్సీ వారు పట్టించుకోకపోయినా టిఆర్ఎస్ నాయకులు స్పందించి సహాయం చేయడంతో ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి రాష్ట్ర ప్రొఫెషనల్ సెల్ కన్వీనర్ గా బాల్ద అశోక్


రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చి 12,( తెలంగాణ పత్రిక )



బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు, అఖిల భారత కనీస వేతన సంఘం మాజీ సభ్యులు, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నేపథ్యంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన బాల్ద అశోక్ బీజేపీ రాష్ట్ర ప్రొఫెషనల్ సెల్ కన్వీనర్ గా నియమితులయినారు. ఈ సందర్భంగా బాల్ద అశోక్ మాట్లాడుతూ సమాజం లో అనేక రంగాలలో ఉన్న ప్రొఫెషనల్స్ కు నరేంద్రమోడీ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించి పార్టీ లోకి ఆహ్వానిస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రొఫెషనల్స్ ని బిజెపి వైపు అడుగులు వేయించి పార్టీ అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన బిజెపి రాష్ట్ర జాతీయ నాయకత్వానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## నీరా కేఫ్ ఉత్పత్తి కేంద్ర భవనం అద్దెకు టెండర్లు

కొత్తగూడెం ఆర్‌సి, మార్చి 12 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ క్లస్టర్ కల్లు గీత కార్మిక సహకార సంఘం లిమిటెడ్‌కు చెందిన హైదరాబాద్ నగరంలోని నీరా కేఫ్ ఉత్పత్తి కేంద్ర భవనాన్ని అద్దెకు ఇవ్వడానికి టెండర్లను ఆహ్వానిస్తూ మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ప్రకటన ప్రకారం ఆసక్తి గల అర్హులైన వ్యక్తులు లేదా సంస్థలు టెండర్ ప్రక్రియలో పాల్గొనవచ్చని తెలిపారు. టెండర్ దరఖాస్తులను మార్చి 9, 2026 ఉదయం 10.30 గంటల నుంచి మార్చి 18, 2026 మధ్యాహ్నం 3 గంటల వరకు కార్యాలయ పనిదినాల్లో సమర్పించవచ్చని పేర్కొన్నారు. టెండర్‌కు సంబంధించిన పూర్తి వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో పొందవచ్చని తెలిపారు. దరఖాస్తులను మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ క్లస్టర్ కల్లు గీత కార్మిక సహకార సంఘం లిమిటెడ్, ఖాదర్ భవన్, హుమాయూన్‌నగర్, హైదరాబాద్ కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. ఆలస్యంగా వచ్చిన టెండర్లను పరిగణనలోకి తీసుకోబోమని అధికారులు స్పష్టం చేశారు.

# ప్రభుత్వ వైద్య సేవల పై వివరించాలి





- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- నేరెళ్ల పీహెచ్ సీ ఆకస్మిక తనిఖీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 12, తెలంగాణ పత్రిక

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి ప్రభుత్వ వైద్య సేవలపై వివరించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల పీహెచ్ సీని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రక్త పరీక్షలు చేసే ల్యాబ్, మందుల గది, ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు. వ్యాక్సిన్లు, మందుల నిలువపై ఆరా తీశారు.రోజు ఆసుపత్రికి ఎందరు రోగులు వస్తున్నారని, ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నారని ఆరా తీశారు. రోగులతో మాట్లాడారు. వైద్య సేవల పై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలుపాలని సూచించారు.ఇక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర తుడుం దెబ్బ నూతన కమిటీ ఎన్నిక

- తెలంగాణ రాష్ట్ర తుడుం దెబ్బ ఉపాధ్యక్షుడిగా పడిగే నాగేశ్వరరావు దొర

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి:



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం. ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గూడూరు మండల కేంద్రం పరిధిలోని మర్రిమిట్ట గ్రామానికి చెందిన, పడిగే నాగేశ్వరరావు దొర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం రోజున మేడారం లోని సమ్మక్క సారలమ్మ గెస్ట్ హౌస్ లో జరిగిన సమావేశం లో, జాతీయ కమిటీని, రాష్ట్ర కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాతీయ అధ్యక్షుడు ఈసం సుధాకర్, ప్రధాన కార్యదర్శ సిద్దబోయిన లక్ష్మీనారాయణ, జాతీయ కమిటీ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపారు. నా మీద నమ్మకంతో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకుగాను, నా వంతు ఆదివాసి సమస్యల పై నిరంతరం కృషి చేస్తానని హామీ ఇస్తున్నానని, నూతన ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడిగే నాగేశ్వరరావు దొర అన్నారు.

# విద్యార్థి మహాసభను విజయవంతం చేద్దాం

- విద్యకు బడ్జెట్‌లో 20 శాతం నిధులు కేటాయించాలి

కొత్తగూడెం ఆర్ సి మార్చి 12 (తెలంగాణ పత్రిక)



విద్యార్థి మహాసభలో విద్యార్థులు, యువత బాధ్యతగా పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. "విద్యను మించిన విత్తము లేదు మానవాళికిన్" అని మహనీయులు పేర్కొన్నట్లు, విద్య లేనిదే వివేకం ఉండదని, వివేకం లేకుండా పురోగతి సాధ్యం కాదని వారు అన్నారు. పురోగతి లేకపోతే ఆర్థిక అభివృద్ధి జరగదని, సమాజంలోని అనేక సమస్యల పరిష్కారానికి విద్యే ప్రధాన మార్గమని సామాజిక విప్లవకారులు పూలే, అంబేద్కర్‌లు స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజల విద్యా విజ్ఞాన అభివృద్ధి కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి పేద, బలహీన వర్గాల విద్యాభివృద్ధికి బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే ప్రస్తుతం పాలకులు విద్యను వ్యాపార వర్గాల అభివృద్ధికి ఉపయోగపడేలా మారుస్తూ, విలువైన విద్యను పేద ప్రజలకు దూరం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ సూత్రాలను పక్కనబెట్టి మనువాద ఆలోచనలకు మార్గం సుగమం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వమే బాధ్యత వహించి అందరికీ సమానంగా విద్య అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యారంగానికి బడ్జెట్‌లో కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ సాధన కోసం హైదరాబాద్‌లోని సాదిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న విద్యార్థి మహాసభలో విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# దశాబ్దాల విద్యార్థుల నిరీక్షణకు తెర






- కొత్తగూడకు డిగ్రీ కళాశాల భవనం ఐదు కోట్ల నిధులతో మంజూరు!
- ఆనందంలో కొత్తగూడ మండల ప్రజలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కలకు పాలాభిషేకం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 12. (తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ ఉమ్మడి మండల కేంద్రంలోని ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల దశాబ్దాల కల నేటికీ నెరవేరింది. మారుమూల ప్రాంతాల విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కాకూడదనే లక్ష్యంతో, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపి, 5 కోట్ల రూపాయల నిధులతో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని మంజూరు చేయించారు. మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు కిలోమీటర్ల మేర ప్రయాణం చేస్తూ పడుతున్న ఇబ్బందులకు ఇక స్వస్తి పలకనున్నారు. ఆర్థిక స్థోమత లేక, కార్పొరేట్ విద్యను అందుకోలేక చదువు మధ్యలోనే ఆపేస్తున్న నిరుపేద విద్యార్థులకు ఈ కళాశాల ఒక గొప్ప అవకాశంగా మారనుంది. భవనం మంజూరైన వార్త తెలియగానే కొత్తగూడ మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు, యువత భారీ ఎత్తున తరలివచ్చి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు."మంత్రి సీతక్క చొరవతో ఏజెన్సీ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది పడింది. ఉన్నత విద్యను పేదలకు చేరువ చేయడమే లక్ష్యంగా, మండలంలో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళ్తోందని కొత్తగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య అన్నారు.

**విద్యా రంగంలో కొత్త వెలుగులు:**

మారుమూల అటవీ ప్రాంతాల్లో సైతం విద్యార్థులు రాణించాలనే మంత్రి సీతక్క ఆశయానికి ఈ నిధుల మంజూరు నిదర్శనమని స్థానిక నేతలు కొనియాడారు. ఈ భవన నిర్మాణంతో కొత్తగూడ ప్రాంతం విద్యా హబ్‌గా మారుతుందని విద్యార్థి లోకం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మహిళా నాయకురాలు కుంజ కుసుమాంజలి-సూర్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్లా నారాయణరెడ్డి, కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరనేని వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్, కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కర్ర జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజం సారంగం, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, మల్లెల రణధీర్ లు పాల్గొన్నారు.

# సే నో టు డ్రగ్స్ అవగాహన ర్యాలీ





**తెలంగాణ పత్రిక దమ్మపేట(మార్చి 12)**

దమ్మపేట మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన పెంచే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు సే నో టు డ్రగ్స్ పై పాఠశాలలో విద్యార్థులకి తెలియజేసి తదనంతరం విద్యార్థులతో మాట్లాడించి, వారికి సన్మానం చేశారు. నార్కోటిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విద్యార్థులకు ఆటలు ఆడుకోవడానికి స్పోర్ట్స్ కిట్ అందజేశారు. మాదక ద్రవ్య దుర్వినియోగానికి దూరంగా ఉండటానికి సమావేశములో ఉన్న ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. "డ్రగ్స్ కు నో చెప్పండి" అనే నినాదంతో అవగాహన ర్యాలీని ఎమ్మెల్యే, అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు కలిసి మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే ప్రమాదాల గురించి అవగాహన పెంచే లక్ష్యంతో నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. దమ్మపేట ప్రధాన కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి కార్యక్రమం ని ముగించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ, తహసీల్దార్ రాం నరేష్ యాదవ్, నార్కోటిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్ రెడ్డి, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, సివిల్ అసిస్టెంట్ సర్జన్ మణిదీప్, జెడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపాల్ ఉషారాణి, సి.డి.పి.ఓ అధికారిణి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కక్కిరాల రమేష్ చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, పగడాల రాంబాబు, దారా మల్లిఖార్జునరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, రూపా రాంబాబు, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీనారాయణ, చాట్ల శ్రీను, దాసరోజు సరిత రామారావు, పసుమర్తి కుసుమాంబ రామభద్రం, పూనేం పోలమ్మ గోరె, దేవయ్య, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# 14 నుండి పదో తరగతి పరీక్షలు

- పరీక్ష కేంద్రానికి సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలి
- అన్ని ఏర్పాట్లు పూర్తి మండల విద్యాధికారి సలీం షరీఫ్



**కోదాడ, మార్చి 12 (తెలంగాణ పత్రిక):**

పట్టణంలో ఈనెల 14 నుండి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాధికారి సలీం షరీఫ్ తెలిపారు. విద్యార్థులు ఎవరు ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పేర్కొన్నారు. కోదాడ పట్టణంలో 11 పరీక్ష కేంద్రాల్లో లోటుపాట్లు తలెత్తకుండా, కట్టదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లను అనుమతించడం లేదని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించామన్నారు. పట్టణంలో 1485 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. 130 మంది సిబ్బంది తో, 11 సెంటర్లలో 22 మంది చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు విధులు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి సెంటర్ కి పోలీస్ బందోబస్తు ఉంటుందని, పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముఖ్యంగా తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, అవసరమైన ఫర్నిచర్తో పాటు వైద్య సేవలను అందుబాటులో ఉంచుతున్నాం అన్నారు.

**విద్యార్థులు ఆందోళనకు గురి కావద్దు..**

విద్యార్థులు పరీక్షల ఒత్తిడికి గురై ఆందోళన చెందవద్దని ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలన్నారు.తల్లిదండ్రులు ప్రశాంత వాతావరణం కల్పించాలని ఒక గంట ముందు విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఐదు నిమిషాలు ఆలస్యమైనా పరీక్షకు అనుమతిస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రశ్నపత్రాలను సీసీ కెమెరాల ఎదుటే తెరిచేలా ఏర్పాటు చేశామని ప్రతి పరీక్ష కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఆయన తెలిపారు.

**ప్రధానోపాధ్యాయులకు ముఖ్య గమనిక...**

కోదాడ హై స్కూల్ భవాని నగర్ అడ్రస్ కోదాడ హై స్కూల్ (కే టి ఎస్) అశోక్ నగర్ విజయవాడ రోడ్డులో ఉంటుందని, ఆక్స్ఫర్డ్ హై స్కూల్ హుజూర్ నగర్ రోడ్డు లోని భారతి విద్యా మందిర్ పక్కన కలదని, ఎస్ వి హై స్కూల్ భవాని నగర్ నందు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురు సందులో ఎస్వీ కాలేజ్ దగ్గర కలదని పదవ తరగతి విద్యార్థులకు ముందస్తుగా తెలియజేయాలని తెలిపారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు ప్రపంచ కిడ్నీ దినోత్సవం



**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి, 12**

కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు, గురువారం నాడు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డావ ఆర్.కిరణ్ రాజకుమార్ ఆదేశాల మేరకు గురువారం న ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా మూత్ర పిండాల వ్యాధులు నివారణ చర్యలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భముగా డివైసిఎంఓ కే.ఎస్.విశ్వమేధి హెల్త్ డాక్టర్ డి. లలిత మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ప్రతి సంవత్సరం మార్చి నెలలోని రెండో గురువారం నాడు అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, 2006లో ప్రారంభమైన ఈ ఉద్యమం, 2026 నాటికి రెండు దశాబ్దాలను పూర్తి చేసుకుంటోంది అని, "అందరికీ మూత్రపిండాల ఆరోగ్యం ప్రజల సంరక్షణ, భూమి రక్షణ" అనే నినాధం తో ఈ ఏడాది అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం నిర్వహించుకుంటున్నాం అని తెలిపారు. కిడ్నీ వ్యాధుల పట్ల అవగాహన పెంచడం నివారణాలను అందరికీ తెలియజేయటం ఈ కిడ్నీ డే యొక్క ముఖ్య ఉద్దేశం అని, మధుమేహం, అధిక రక్త పోటు నొప్పి మాత్రలు ఎక్కువగా వేసుకోవటం ద్వారా దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధులు వస్తాయని, కిడ్నీ వ్యాధిని "నిశ్శబ్ద వ్యాధి" అని పిలుస్తారు, ఎందుకంటే 80% కిడ్నీలు దెబ్బతినే వరకు బయటకు ఎటువంటి లక్షణాలు కనిపించవని ఏ లక్షణాలు కనిపించవు అని,కొన్ని లక్షణాలు గుర్తిచటం ద్వారా కిడ్నీ వ్యాధుల బారిన పడకుండా ఉంటారని తెలుపుతూ కిడ్నీ వ్యాధుల నివారణ కొరకు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ, బిపి, షుగర్ ను నియంత్రణలో ఉంచుకుంటూ, ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకొని కిడ్నీలను కాపాడుకోవాలని వివరించారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు కిడ్నీ వ్యాదిన పడిన వారికి ప్రత్యేక డయాలసిస్ వార్డు ను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైసిఎంఓ కే.ఎస్.విశ్వమేధి, హెల్త్ డాక్టర్ డి. లలిత, మెయిన్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# నాగ్సన్ పల్లి పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి బహుకరణ

**పాపన్నపేట, ప్రతినిధి మార్చి12 (తెలంగాణ పత్రిక)**

పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సన్ పల్లి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు అవసరమయ్యే పరీక్షల సామాగ్రిని సూర్య పత్రిక జర్నలిస్ట్ వాలి జగదీశ్వర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండెం సుశీల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చంద్రమ్మ, స్థానిక ప్రధానోపాధ్యాయులు నజీరుద్దీన్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, నవీన్ కుమార్, ఎస్.ఓ రాజు సి.ఎం.ఓ, రిటైర్ ప్రధానోపాధ్యాయులు రాం కిషన్, మహిపాల్ రెడ్డి, వట్టం సంగమేశ్వర్, సాయి కృష్ణ, నాయకులు దుర్గేష్, జగదీశ్వర్, విజయ వి,ఓ ఉపాధ్యాయులు శ్రీనివాస్, అశోక్ కుమార్, నర్సిములు, సిద్దేశ్వర్, రేఖా, ముజీబ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే పీఏ మోహన్, తండ్రి మరణం కుటుంబానికి పరామర్శ



**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 12, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పీఏ అనంతోజి మోహన్, తండ్రి అనంతోజి రామకృష్ణ ఆచార్య, 03/05/2026న స్వర్గస్తులయ్యారు. ఆయన మరణం. పట్ల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపేందుకు 7వ రోజు గురువారం అనంతోజి మోహన్,ను పలువురు కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా మోహన్, తండ్రి ఆత్మకు శాంతి, కలగాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, తెలిపారు.ఈ కార్యక్రమంలో ద్యావ వెంకట్ రెడ్డి, బోయినిపల్లి వేద న్యూస్ రిపోర్టర్ మైలారం మహేష్, తెలంగాణ పత్రిక సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గూడ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రిజ్వాన్ బాషా షేక్ గారిని సన్మానించిన



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)12/03/26**

గద్వాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డి డి సి ) అధ్యక్షులు శ్రీ రాజీవ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి గద్వాల జిల్లాకు హృదయపూర్వక స్వాగతం పలికారు. జిల్లాలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజలకు అందాల్సిన సేవలపై విస్తృతంగా చర్చించారు.

## ప్రజపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మున్సిపల్ చైర్ చైర్మన్ సుధా బాలు సన్మానించిన బీసీ జేఏసీ



**మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 12:(తెలంగాణ పత్రిక):-**

మిర్యాలగూడ పట్టణంలోని 45వ వార్డ్ షాబునగర్ లో ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక మున్సిపల్ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున మిర్యాల గూడ మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలు ని బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ కుటుంబం మరియు వార్డ్ సభ్యులతో శాలువాతో చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 45వ వార్డ్ కౌన్సిలర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, సామాజిక వేత్త పోలా యాదయ్య, ఆవుదారపు మురళి ముదిరాజ్, ఉబ్బపల్లి కాశయ్య, బంటు విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు ముదిరాజ్, నక్క పద్మ, ఖాజా, పోలా హైమావతి, దోనేటి ఆశోక్, కోలా రాంబాబు ముదిరాజ్, బంటు హన్మంత్, బంటు మేఘన తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి నిర్మాణం కల నెరవేర్చిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి



**నల్లబెల్లి మార్చి 12 తెలంగాణ పత్రిక**

నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామంలో పెద్దతండలో భూక్య రాజేందర్ కు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగా నల్లబెల్లిమండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించినారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మాలోతు రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ ఎన్ ఎస్ యు ఐ డివిజన్ అధ్యక్షులు బేతి భరత్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా మునేందర్ రుద్రగూడెం గ్రామ అధ్యక్షులు అజ్మీర తిరుపతి నల్లబెల్లి గ్రామ అధ్యక్షులు బత్తిని మహేష్ కాంగ్రెస్ నాయకులు అయ్యప్ప కర్ణాకర్ కోల లింగయ్య అనిల్ రాజేందర్ పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.

- ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన గుర్తు తెలియని వాహనం.
- రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి.
- ఇంటర్ చివరి పరీక్ష రాయడానికి వెళ్తూ అనంత లోకాలకు
- మృతులు కొత్తూరు వాసులు.

రాజేంద్రనగర్ ప్రతినిధి,మార్చి 12,తెలంగాణ పత్రిక.



ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు చివరి పరీక్ష రాసేందుకు శంషాబాద్ లోని పరీక్షా కేంద్రానికి బయలుదేరి వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శంషాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కొత్తూరు మండల కేంద్రానికి చెందిన విక్కీ సింగ్, సూరజ్ ఇద్దరు విద్యార్థులు శంషాబాద్ కేంద్రంలో ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ సెంటర్ కు బైక్ పై పరీక్ష రాయడానికి వెళ్తుండగా మదనపల్లి పాత తండా సమీపంలో గుర్తు తెలియని వాహనం బైక్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టు మార్టమ్ కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 12:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు, 14వ వార్డు, 38వ వార్డుల లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతులకు పూలదండలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు వారి కుటుంబానికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

- గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసిన కో- ఆర్డినేటర్ డాక్టర్ చింత రమేష్





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 12. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, డాక్టర్ లను, వైద్య సిబ్బందిని, రిజిస్టర్ లను తనిఖీ చేసి, సామాజిక ఆరోగ్య కేంద్రంలోని అన్ని భాగాలను, కో - ఆర్డినేటర్ డాక్టర్ చింతా రమేష్ తనిఖీ చేశారు. తధానంతరం ఆపరేషన్ థియేటర్ ను, ఓపి విభాగాన్ని, రోగుల అవార్డును పరిశీలించి రోగులతో మాట్లాడారు. వైద్యం సేవలు సరైన రీతిలో అందుతున్నాయా? అని రోగులను అడిగి తెలుసు కున్నారు. రోగులకు పెట్టే భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు ఎక్కువ శాతం జరిగే విధంగా డాక్టర్ లే ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించే విధంగా చేయాలని, డాక్టర్ లకు సూచించారు. వైద్యానికి వచ్చే ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు తీసుకొని దవాఖానకు రావాలని రోగులకు సూచించారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. శానిటేషన్, పరిశుభ్రత వాటిపై అవగాహన కలిగించారు. ఆస్పత్రి ఆవరణ లో డాక్టర్ చింత రమేష్, డాక్టర్ వీరన్న లు మొక్కలు నాటారు. మొక్కలు నాటి వాటిని పెంచే విధంగా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో డాక్టర్లు లక్ష్మణ్, నవత, హెడ్ నర్సులు ఇంద్ర, సుజయ, మంజులరాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు ప్రపంచ కిడ్నీ దినోత్సవం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి,12




కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు, గురువారం నాడు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డావ ఆర్.కిరణ్ రాజకుమార్ ఆదేశాల మేరకు గురువారం న ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా మూత్ర పిండాల వ్యాధులు నివారణ చర్యల పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భముగా డివైసిఎంఓ కే.ఎస్. విశ్వమేధి హెల్త్ డాక్టర్ డి.లలిత మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ప్రతి సంవత్సరం మార్చి నెలలోని రెండో గురువారం నాడు అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, 2006లో ప్రారంభమైన ఈ ఉద్యమం, 2026 నాటికి రెండు దశాబ్దాలను పూర్తి చేసుకుంటోంది అని, “అందరికీ మూత్రపిండాల ఆరోగ్యం ప్రజల సంరక్షణ, భూమి రక్షణ“ అనే నినాధం తో ఈ ఏడాది అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం నిర్వహించుకుంటున్నాం అని తెలిపారు. కిడ్నీ వ్యాధుల పట్ల అవగాహన పెంచడం నివారణాలను అందరికీ తెలియ జేయటం ఈ కిడ్నీ డే యొక్క ముఖ్య ఉద్దేశం అని, మధుమేహం, అధిక రక్త పోటు నొప్పి మాత్రలు ఎక్కువగా వేసుకోవటం ద్వారా దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధులు వస్తాయని, కిడ్నీ వ్యాధిని “నిశ్శబ్ద వ్యాధి“ అని పిలుస్తారు, ఎందుకంటే 80% కిడ్నీలు దెబ్బతినే వరకు బయటకు ఎటువంటి లక్షణాలు కనిపించవని ఏ లక్షణాలు కనిపించవు అని, కొన్ని లక్షణాలు గుర్తిచటం ద్వారా కిడ్నీ వ్యాధులబారిన పడకుండా ఉంటారని తెలుపుతూ కిడ్నీ వ్యాధుల నివారణ కొరకు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ, బిపి, షుగర్ ను నియంత్రణ లో ఉంచుకుంటూ, ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకొని కిడ్నీలను కాపాడుకోవాలని వివరించారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు కిడ్నీ వ్యాదిన పడిన వారికి ప్రత్యేక డయాలసిస్ వార్డు ను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమం లో డివైసిఎంఓ కే.ఎస్.విశ్వమేధి, హెల్త్ డాక్టర్ డి. లలిత, మెయిన్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తుకు బానిసలయితే భవిష్యత్తు అంధకారం





- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి,12

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా “మత్తుపదార్థాల వినియోగం-అనర్థాలు“ అంశం పై స్థానికులకు, విద్యార్థినీ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ లక్ష్మీదేవిపల్లి పోలీసులు, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో చాతకొండ రోడ్డులోని ఎస్ ఎస్కన్వెన్షన్ ఫంక్షన్ హాలు నందు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా డ్రగ్స్ వినియోగంపై అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 700 మందికి పైగా విద్యార్థినీ, విద్యార్థులు, స్థానికులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ముందుగా కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ ఎస్పీకి స్వాగతం పలికారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలయితే ఎవరి భవిష్యత్తయినా అంధకారం అవుతుందని అన్నారు.ముఖ్యంగా విద్యార్థి దశ నుండే లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ లక్ష్యాలను సాధించే దిశగా ప్రతి ఒక్కరు కష్టపడి చదువుకోవాలని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ప్రస్తుత పరిస్థితులలో గంజాయి వంటి మహమ్మారిని అరికట్టడంలో జిల్లా పోలీసు శాఖ విశేష కృషిని అందిస్తుందని తెలిపారు.గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు సుమారుగా 6500 కేజీల గంజాయిని అక్రమ రవాణా చేస్తుండగా దేశంలోనే అత్యధికంగా జిల్లా పోలీసులు సీజ్ చేయడం జరిగిందన్నారు. గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన నేరస్తుల పై పీడియాక్టులను నమోదు చేయడమే కాకుండా వారి ఆస్తులను కూడా జప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని,ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకుని,తమ ప్రాంతానికి,తల్లీదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించిన వీడియోలను ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ డ్రగ్స్ వినియోగం-అనార్థాల కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ ,ఫారెస్ట్ డివిజనల్ అధికారి కోటేశ్వరరావు,ఎక్సయిజ్ అడిషనల్ ఎస్పీ కరంచంద్, మండల విద్యాధికారి కృష్ణయ్య,ఈగల్ టీం ఇన్స్పెక్టర్ రామ్ ప్రసాద్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను సిసి రోడ్లు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 12:(తెలంగాణ పత్రిక):-



నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం దుబ్బ తండా గ్రామపంచాయతీ మరియు కుంటకింది తండా గ్రామాలలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళు మరియు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ళు లబ్దిదారులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేద ప్రజల సొంత కలలను నెరవేరుస్తునందుకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధి దారులు ప్రజా ప్రభుత్వం పై చూపిస్తున్న ఆదరణకు కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడిగా గర్వ పడుతున్నాను అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన దగ్గర నుంచి నేటి వరకు సన్నబియ్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక పథకాలు పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజా పాలన అందిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య అనుచరుడి పాడే మోసిన షబ్బీర్ అలీ

కామారెడ్డి, మార్చ్ 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన మాజీ జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి అంతిమయాత్రలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని తన మానవత్వాన్ని చాటుకున్నారు. మోహన్ రెడ్డి చివరి మజిలీలో షబ్బీర్ అలీ వారి నివాసానికి చేరుకుని భౌతికకాయంపై పూలగుచ్చం ఉంచి నివాళులు అర్పించారు. శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో షబ్బీర్ అలీ గారు స్వయంగా పాడే మోసి తన ముఖ్య అనుచరుడి పట్ల ఉన్న ఆత్మీయతను, అనుబంధాన్ని చాటుకున్నారు. అందరితో కలిసి నడుస్తూ చివరి యాత్రలో పాల్గొనడం అక్కడున్న వారిని భావోద్వేగానికి గురి చేసింది. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ మోహన్ రెడ్డి పార్టీకి నిబద్ధతతో పనిచేసిన మంచి నాయకుడు. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా తీరని లోటు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ నేను అండగా ఉంటాను” అని తెలిపారు.

# ప్రముఖ వ్యాపారవేత్త చాట్ల శ్రీశైలంకి నివాళులర్పించిన షబ్బీర్ అలీ

కామారెడ్డి ,మార్చ్ 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

కామారెడ్డి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవకుడు చాట్ల శ్రీశైలం ఇటీవల స్వర్గస్తులైన నేపథ్యంలో గురువారం నిర్వహించిన వారి పెద్దకర్మ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై నివాళులర్పించారు. కామారెడ్డి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న షబ్బీర్ అలీ చాట్ల శ్రీశైలం చిత్రపటానికి పూలమాల వేసి వారి స్మృతిని స్మరించుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,

చాట్ల శ్రీశైలం కామారెడ్డి పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్తగా మాత్రమే కాకుండా, అనేక మందికి ఉపాధి కల్పించిన దాతృత్వ స్వభావం కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. తమ వ్యాపార సంస్థల ద్వారా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వేలాది కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, సమాజానికి సేవలందించిన వ్యక్తి అని ఆయన కొనియాడారు. అదేవిధంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా శ్రీశైలం ఎల్లప్పుడూ ముందుండేవారని, అవసరమైన వారికి సహాయం చేయడంలో ఎప్పుడూ వెనుకాడని మంచి మనసున్న వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారని షబ్బీర్ అలీ గారు తెలిపారు.శ్రీశైలం గారి మృతి వారి కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా, కామారెడ్డి జిల్లాలో ఆయన సంస్థలతో అనుబంధం



ఉన్న వేలాది కుటుంబాలకు తీరని లోటని షబ్బీర్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, సామాజిక వేత్తలు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని చాట్ల శ్రీశైలం కి నివాళులర్పించారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై నూతన ప్రజాప్రతినిధులకు జిల్లా స్థాయి శిక్షణ





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)12/03/26

నేడు గద్వాల పట్టణంలోని బృందావన్ గార్డెన్స్‌లో "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక" పై నూతన కౌన్సిలర్లు మరియు సర్పంచ్‌లకు ఒకరోజు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు, జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) నర్సింగ్ రావు, మరియు ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ పాల్గొన్నారు.

శిక్షణలోని ముఖ్యాంశాలు:

99 రోజుల కార్యాచరణ ద్వారా గ్రామాలు మరియు పట్టణాల సమగ్ర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల పై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని వివరించారు. పారిశుధ్యం, మంచినీటి సరఫరా మరియు మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు, ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ మున్సిపాలిటీల చైర్మన్లు, మండలాల సర్పంచ్‌లు మరియు కౌన్సిలర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజా సేవలో భాగస్వాములవుదాం – ప్రగతి పథంలో పయనిద్దాం.

# రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆధ్వర్యంలో గీసుకొండ ప్రాథమిక పాఠశాలకు 2లక్షల రూపాయల విలువైన 40 డ్యుయల్ డెస్క్ ల అందజేత





పరకాల/గీసుకొండ/ మార్చి 12 తెలంగాణ పత్రిక

గీసుకొండ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం, గీసుకొండ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ ప్రత్యేక చొరవతో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ వారు, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డెక్కన్ వారి సహకారంతో రూ2లక్షల రూపాయలు వెచ్చించి,40 డ్యుయల్ డెస్క్ ( బెంచీలను) అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ నమ్రత అధ్యక్షత ఏర్పాటు చేసిన సమావేశంలో రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్ వి రాంప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరుకాగా వరంగల్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు కొండూరు శివప్రసాద్, సెక్రటరీ గాదె ఎల్లరాజు, హైదరాబాద్ డెక్కన్ రోటరీ క్లబ్ సెక్రటరీ జి. కిరణ్, డీఏ ఆర్ ఈ ప్రాజెక్టు చైర్మన్ టి. మురళి, అసిస్టెంట్ గవర్నర్ యస్ నరేష్, ఎంఈఓ రవిందర్, పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ, ఏఏపిసి చైర్మన్ వంగ ఉమారాణి అతిధులుగా హాజరు కాగా రోటరీ క్లబ్ బాధ్యులు ఎల్లంకి రాజయ్య, అనంతుల కుమారస్వామి, మామిడాల సుధాకర్, రమేష్ బాబు, తోట వెంకట నాగరాజు, ముస్కు భాస్కర్ రెడ్డి , స్థానికుడు పంతులు పల్లి, హెడ్మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి, గతంలో పాఠశాలలో పనిచేసిన కొత్తూరు గెజిటెడ్ హెడ్మాస్టర్ విటోభా, సంగెం పియస్ హెచ్ ఎం ఇందిరాదేవి, రిటైర్డ్ హెడ్మాస్టర్ రవిందర్, పాఠశాల ఉపాధ్యాయులు విజయలక్ష్మి, దివ్య, వెంకటరమణ, శ్రీదేవి, అంగన్వాడీ టీచర్లు వీరగొని నిర్మలాదేవి, కోల నిర్మల, ఎంఆర్సీ సిబ్బంది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

– మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్

కోదాడ, మార్చి 12(తెలంగాణ పత్రిక):

ఖాతా దారులకు అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను అంతర్జాతీయ హై క్వాలిటీ హైమ్ రేటింగ్ సంస్థ ఫైవ్ స్టార్ రేటింగ్ ప్రకటించిందని సుధా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ తెలిపారు. గురువారం కోదాడ పట్టణంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 26 ఏళ్లుగా 300 కోట్ల టర్నోవర్‌తో 9 శాఖలలో ఖాతా దారుల కు నమ్మకమైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం రుణాలు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నా మన్నారు. కమర్షియల్ బ్యాంకులకు దీటుగా తక్కువ వడ్డీకే బంగారం, ఇండ్లు, వ్యక్తిగత, వ్యాపార రుణాలు అందిస్తున్నామని ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిపాజిట్ల పై అధిక వడ్డీ చెల్లిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో చైర్మన్ మీలా మహాదేవ్,వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్ర శేఖర్, డైరెక్టర్లు తోట శ్యామ్, స్వామి వెంకటేశ్వర్లు,ఇరుకుల్ల చెన్న కేశవ రావు, వెంపటి




వెంకట రమణ,బ్యాంక్ మేనేజర్ చెన్నూరు. రవి కుమార్, మరియు బ్యాంక్ సిబ్బంది ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కా అమ్మకాల పై సూర్యాపేట పోలీస్ ఉక్కుపాదం

– రూ.15 వేల విలువైన ఉక్కా స్వాధీనం.

– వస్త్ర దుకాణాల్లో అమ్మకాలు చేస్తున్న వ్యాపారుల పై మూడు కేసు నమోదు.

తెలంగాణ పత్రిక, సూర్యాపేట మార్చి 12



ప్రజల ఆరోగ్యాలను హరించే వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు అని సూర్యాపేట జిల్లా కె.నరసింహహెచ్చరించారు. నమ్మదగిన సమాచారం మేరకు సూర్యాపేట పట్టణ పోలీసులు సూర్యాపేట పట్టణం మెయిన్ రోడ్ నందు గల ఆర్.వి ఫ్యాషన్స్, ఎక్స్ట్రీమ్ ఫ్యాషన్స్ వస్త్ర దుకాణాల నందు ఉక్కా అమ్మకాలు నిర్వహిస్తున్నారు అనే సమాచారం పట్టణ పోలీసులు తనిఖీలు నిర్వహించగా 15 వేల రూపాయల విలువైన ఉక్కా ప్యాకెట్లు దొరికనైనది. అని ఎస్పి నరసింహ తెలిపినారు. దీనికి సంభందించి ముగ్గిరిపై కేసు నమోదు చేయడం జరిగినది అన్నారు. ప్రజల ఆరోగ్యాలను హరించే ఇలాంటి వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి హెచ్చరించారు, దీనిని సేవించడం వల్ల ఆరోగ్యాలు నాశనం అవుతాయని అన్నారు.యువత ఇలాంటి చెడు అలవాట్లకు లోనుకావొద్దు అని తెలిపారు. ఇలాంటి అమ్మకాలకు సంబంధించిన సమాచారం పోలీసు వారికి తెలియజేయాలని కోరారు.

# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై ఫోటో ఎగ్జిబిషన్‌ను వీక్షించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



తెలంగాణ పత్రిక ,సూర్యాపేట మార్చి 12

గురువారం జిల్లా కేంద్రంలోని రవి మహల్ కన్వెన్షన్ లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో డిపిఆర్ఓ వల్లోజి శ్రీనివాస రావు ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ వీక్షించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను వారు పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించేలా ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఎగ్జిబిషన్ ఏర్పాట్లలో సీనియర్ అసిస్టెంట్ పి. సుధాకర్, రికార్డు అసిస్టెంట్ అనిల్ కుమార్, డ్రైవర్ రహీం, అశోక్, నరేష్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, సీఈఓ జడ్పీ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ టాయిలెట్ నిర్మాణం పై స్థానికుల అభ్యంతరం.

– టాయిలెట్ వద్దు – ఇబ్బందులు పడలేం

– 25వ వార్డు ప్రజల ఆందోళన



కోదాడ, మార్చి 12 (తెలంగాణ పత్రిక):

పట్టణంలోని 25వ వార్డు చేపల మార్కెట్ సమీపంలో పబ్లిక్ టాయిలెట్ నిర్మాణ ప్రతిపాదనపై వార్డు కౌన్సిలర్, స్థానికులు మండిపడుతున్నారు. గత పదేళ్లుగా వినియోగంలో లేని పాత టాయిలెట్‌ను కూల్చివేసిన అధికారులు, అదే స్థలంలో మళ్లీ కొత్తది నిర్మించాలని చూడటం సరికాదన్నారు. రాత్రివేళల్లో అసాంఘిక కార్యకలాపాలు, మద్యం సేవించడం వంటివి సాగుతున్నాయన్నారు. ఇరుకైన గల్లీ కావడంతో వర్షం వస్తే నీరు నిలిచి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపాలిటీ నుంచి బస్టాండ్ వరకు పలు టాయిలెట్లు అందుబాటులో ఉన్నాయని అవే వాడకంలో లేవని వార్డులో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయమంటే నిధులు లేవని చెప్పే కమిషనర్ ప్రజలకు ఉపయోగపడని చోట నిధులు ఖర్చు చేయడం దుర్వినియోగమేనని విమర్శించారు. తమ అభ్యర్థనను కాదని ఇక్కడ టాయిలెట్ నిర్మించాలని చూస్తే ఊరుకోమన్నారు. ఎట్టి పరిస్థితుల్లో టాయిలెట్ నిర్మించకుండా అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్‌బాబా తాబుసం, జంపాల భద్రయ్య, భూలక్ష్మి, రామకృష్ణ, శ్రీనివాసరావు, మజీద్,ముత్యాలరావు, జాన్ బీ తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ డే సమావేశ నిర్వహణ



తెలంగాణ పత్రిక/దమ్మపేట (మార్చి 12)

దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రతీ నెల నిర్వహించే విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ డే కార్యక్రమం గురువారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందస్తుగా కాన్పు అయిన మహిళ ఐదు సంవత్సరాల వరకు గర్భం దాల్చకుండా జాగ్రత్తలు, తీసుకోవల్సిన చర్యలు చెప్పారు. ఐదు సంవత్సరాలు గ్యాపు ఇవ్వడం వలన గర్భస్రావం అయ్యే అవకాశాలు ఉండవు అని పిల్ల, తల్లి ఆరోగ్యంగా ఉంటారు. ప్రసవం తర్వాత బాలింతలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఇచ్చే కాపర్ టి నాన్-హార్మోనల్ గర్భనిరోధక పరికరం ని నిపుణులు అయిన వైద్యులచే ధరించడం వలన గర్భాధారణ జరగదు అన్నారు. 14 నుండి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకాలు వేయించాలని తెలిపారు. బాలికల ఆరోగ్యం కోసం ఎంతో అవసరమైన హెచ్‌పీవీ టీకా తల్లి తండ్రుల ఆమోదంతో వేస్తాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, ఉయ్యాల లక్ష్మీనారాయణ, దాసరోజు సరిత, పసుమర్తి కుసుమాంబ, ఏ.ఎన్.ఎంలు పి.సరిత, టి.అనిత, ఆశాలు నారాయణమ్మ, రజిత, సంధ్య, రమణ, రమాదేవి, వరలక్ష్మి, సమ్మక్క, అంగన్వాడీ టీచర్లు సీతారవమ్మ, శాంతి, రమణ, మంగాదేవి,బేగం, పద్మ, గౌస్య, సుమతి, అలివేలు, హేమ, విజయ, ధనలక్ష్మి, విజయలక్ష్మి, గర్భవతులు, బాలింతలు, పంచాయతీ సిబ్బంది భీమా శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

## హృద్రోగికి పునర్జన్మ ఆఫ్-పంప్ బైపాస్ విజయవంతం.

– గుండె శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ వెంగల్ రెడ్డి



కోదాడ, మార్చి 12 తెలంగాణ పత్రిక:

తీవ్రమైన గుండె జబ్బుతో పాటు దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్న 61 ఏళ్ల మహిళకు మలక్‌పేట్ యశోద హాస్పిటల్‌లో అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స నిర్వహించి ప్రాణాలు కాపాడినట్లు ప్రముఖ గుండె శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ వెంగల్ రెడ్డి తెలిపారు. గురువారం కోదాడ పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాన రక్తనాళాల్లో అడ్డంకులు ఉండటం, షుగర్, బీపీ వంటి సమస్యల వల్ల ఈ కేసు అత్యంత ప్రమాదకరంగా మారిందన్నారు. గుండెను ఆపకుండా నిర్వహించే 'ఆఫ్-పంప్' పద్ధతిలో బైపాస్ శస్త్రచికిత్స చేసి రోగిని ప్రాణాపాయం నుంచి రక్షించామన్నారు. శస్త్రచికిత్స జరిగిన రోజే వెంటిలేటర్ తొలగించామని, ప్రస్తుతం ఆమె పూర్తి ఆరోగ్యంతో ఉన్నారని వివరించారు. అత్యాధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో ఎంతటి క్లిష్టమైన కేసులనైనా విజయవంతంగా పూర్తి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ అన్ని రకాల వసతులు, వైద్య బృందం ఉన్న ఆసుపత్రులలో చికిత్స చేసుకోవాలన్నారు. అతి త్వరలోనే జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు కోదాడలో మెగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం లక్ష్మణ్ శ్రీకాంత్, సీనియర్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ భారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం.

– నల్లబండగూడెంలో మెగా వైద్య శిబిరం.400 మందికి పరీక్షలు

కోదాడ, మార్చి 12(తెలంగాణ పత్రిక):



పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ కృషి అభినందనీయమని సర్పంచ్ అలసకాని భవాని శరభేశ్వర రావు అన్నారు. గురువారం నల్లబండగూడెం గ్రామంలో చక్కా చేన్నయ్య జ్ఞాపకార్థం ఐషు ప్రొడక్ట్స్ అధినేత చక్కా హరిబాబు సహకారంతో యశోద హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.శిబిరంలో దాదాపు 400 మందికి షుగర్, బీపీ, ఈసీజీ, 2డీ ఎకో మరియు థైరాయిడ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందు లు పంపిణీ చేశారు.సామాజిక సేవలో స్వర్ణ భారతి ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విశిష్ట అతిథిగా పైడిమర్రి సత్యబాబు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్, ఓరుగంటి కిట్టు,యధా సుధాకర్, ట్రస్ట్ సభ్యులు హైమావతి, శ్రీనివాసరావు, కొత్తూరి శ్రీనివాసరావు,అనిల్ గ్రామ పెద్దలు వైస్ సర్పంచ్ యరమల అరుణ, శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సుశీల బెంజిమన్,రంగారావు గారు,నల్లపాటి నరసింహారావు,సుధాకర్, ముంద్ర శివరామ కృష్ణ,మొదల రాజా,ఎదులాపు నరసింహారావు,ముంద్ర సీతయ్య, మాగంటి ముత్తయ్య,బోయిల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పని చేయాలి





– రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

– ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతానికి అందరూ భాగస్వాములు కావాలి

వరంగల్ జిల్లా/ గీసుగొండ/ 12 మార్చి 2026:

గురువారం వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలం మరియాపురం గ్రామంలోని ఎస్.ఎస్. ఫంక్షన్ హాల్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై జిల్లాలోని ప్రజా ప్రతి నిధులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని,వందేమాతరం, జయ జయహే తెలంగాణ గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మార్చి 6 నుండి జూన్ 12 వరకు అమలు చేస్తున్న 99 రోజుల కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. సర్పంచ్ నుంచి మంత్రి వరకు ప్రతి ఒక్కరూ స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి దార్శనికతకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని, సంక్షేమ పథకాలు, ప్రజా సేవలను ప్రజల్లోకి వేగంగా తీసుకెళ్లాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను క్లియర్ చేయడం, గ్రామాలు మరియు పట్టణాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను ప్రత్యేకంగా చేపట్టడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభతరం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే మన పనితీరుకు ప్రధాన ధ్యేయంగా ఉండాలని అన్నారు. ఈ 99 రోజుల ప్రణాళిక ద్వారా పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.గత రెండు సంవత్సరాల్లో రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. మంత్రి సూచించారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని అన్నారు.గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో పారిశుధ్యం అత్యంత కీలకమని తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పరిశుభ్రతను పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని, ప్రజల ఆరోగ్యం కాపాడటంలో శానిటేషన్ ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గ్రామాలు, పట్టణాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను నియంత్రిస్తూ పర్యావరణానికి హాని కలిగించని ప్రత్యామ్నాయాలను ఉపయోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలి. గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన మహానుభావుల సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు.అభివృద్ధికి ఆదర్శంగా నిలిచిన గ్రామాలను సందర్శించి అక్కడ అమలు చేసిన విధానాలను తెలుసుకుంటే ప్రజాప్రతినిధులకు పరిపాలనలో ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. శిక్షణ కార్యక్రమాల్లో నేర్చుకున్న విషయాలను ఆచరణలో పెట్టి ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ వారి విశ్వాసాన్ని పొందాలని సూచించారు.పదవులు శాశ్వతం కావని, కానీ ప్రజలకు చేసిన సేవలు మాత్రం చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొంటూ ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజల మనసులను గెలుచుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా జిల్లాలో అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా ప్రజాప్రతినిధులకు సమగ్రంగా వివరించారు. గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం గుర్తించిన 10 కీలక అంశాలపై ప్రత్యేక కార్యాచరణను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఐదు దశల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభలు, ఏప్రిల్ 16న మండల స్థాయి కార్యక్రమాలు, మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమాలు, మే 22న జిల్లా స్థాయి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు.99 రోజుల కార్యాచరణలో భాగంగా పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ప్రజల ఆరోగ్యం, రోడ్డు భద్రత (అరైవ్-అలైవ్), సంక్షేమ పథకాల అమలు, పిల్లల భద్రత డ్రగ్స్‌కు అడ్డుకట్ట, రైతు సంక్షేమం మరియు వ్యవసాయం అభివృద్ధి, విద్యా రంగం, యువత మరియు క్రీడలు, మహిళల సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి 10 ముఖ్య అంశాలపై దృష్టి సారిసస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి చేతుల మీదుగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు, ప్రజాప్రతినిధులకు ఐడెంటిటీ కార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట చైర్పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, వర్ధన్ పేట చైర్పర్సన్ సారంగపాణి, డిసిపి అంకిత్ కుమార్ , డిఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఆదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై వి గణేష్, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిపిఓ కల్పన, జిల్లాలోని సర్పంచులు, కౌన్సిలర్లు జి.డబ్ల్యూ.ఎం.సి పరిధిలోని కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి బ్యాంకు ఆధ్వర్యంలో 12,80,కి ఎకరం భూమి బహిరంగ వేలం

నల్లబెల్లి మార్చి 12 తెలంగాణ పత్రిక



డిసిసి బ్యాంకు నర్సంపేట బ్రాంచ్ నుండి లోన్ తీసుకున్న వరికెల రాంబాబు తండ్రి రాజేశ్వర్ రావు వరికెల మానస భర్త రాంబాబు నారక్కపేట గ్రామానివాసి నల్లబెల్లి మండల వాస్తవ్యులు ఇరువురు కలిసి సుమారుగా 8,00,000 లోన్ తీసుకొని గత నాలుగు సంవత్సరాలుగా ఎలాంటి కిస్తీలూ కట్టడం లేదు అనేక నోటీసులు ఇచ్చియినప్పటికి ఎలాంటి స్పందన లేకపోవడం వలన డిసిసి బ్యాంకు సేల్ ఆఫీసర్ శ్రీ సంధి మధు కోపరేటివ్ యాక్ట్ 1964 ని అనుసరించి బహిరంగ వేలం నోటీసు 30 రోజుల ముందు ఇచ్చినప్పటికి వారినుండి ఏలాంటి స్పందన లేకపోవడం చేత నేడు నరక్క పేట గ్రామపంచాయతీ ఆవరణలో బహిరంగ వేలంలో వరికెలా రాంబాబు భూమిని అమ్మి వేయడం జరిగింది ఈ వేలంలో అత్యధిక వేలం పాట పాడి శంకర్ 1 ఎకరాం భూమిని 12,80,000/- రూపాయలకు సొంతం చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ విజయ కుమారి, నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ జయప్రకాశ్, నల్లబెల్లి బ్రాంచ్ మేనేజర్ యాకుబ్ పాషా, మేనేజర్ శ్రీలత, నాగరాజు వెంకటరమణ, ముద్ర బోయిన రమేష్, ఆంజనేయులు, సుధాకర్, రాజు, రమేష్, రజిని తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలను సందర్శించిన కలెక్టర్





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 12, తెలంగాణ పత్రిక

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులోని డా.బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలను కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని పలు విభాగాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ముందుగా కళాశాలలోని సాయిల్ సైన్స్, ఎంటమాలజీ, జెనెటిక్స్, ప్లాంట్ బ్రీడింగ్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ నిర్వహిస్తున్న మట్టి, నీటి నమూనాల విశ్లేషణ విధానాలు, హాని కలిగించే కీటకాలు, వాటి నివారణ పద్ధతులపై అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు.పంటల మెరుగైన రకాలను అభివృద్ధి చేయడానికి చేపడుతున్న పరిశోధన కార్యక్రమాల పై అధ్యాపకులు, విద్యార్థులు కలెక్టర్‌కు వివరించారు. మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి కళాశాలలో అందుతున్న వసతులు, మౌలిక సదుపాయాల కల్పన గురించి ఆరా తీశారు. సందర్శనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కళాశాల అసోసియేట్ డీన్ సునీత దేవి, తదితరులు ఉన్నారు.

# అంజన్న ఆశీర్వాద పాదయాత్రను విజయవంతం చేయండి

**- బిజెపి మండల అధ్యక్షులు కోడే రమేష్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 12

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో గురువారం రోజున కార్యకర్తల సమావేశం ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా ఇంచార్జ్ గంగాడి మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో స్థానిక సంస్థల మున్సిపల్ ఎన్నికలలో బిజెపి నాయకులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనందుకు గాను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ మార్చి 14 శనివారం ఉదయం 6 గంటలకు కరీంనగర్‌లోని మహాశక్తి అమ్మవారు ఆలయం నుండి కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం వరకు 40 కిలోమీటర్ల మేర అంజన్న ఆశీర్వాద పాదయాత్రను చేపట్టడం జరిగింది. ఈ పాదయాత్రకు గంభీరావుపేట మండల నాయకులు భాజపా సర్పంచులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు ల స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార



ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ ఉపాధ్యక్షులు నర్సింలు దేవరాజు నాయకులు డాక్టర్ సత్యనారాయణ దేవరాజు రవీందర్ నర్సింలు దేవేందర్ యాదవ్ రవీందర్ నాయక్ ఎల్లం నరేష్ భాస్కర్ నాయక్ రాజు తిరుపతి దేవేందర్ నాయక్ పాల్గొన్నారు.

# లక్షల వ్యయంతో బస్టాండ్ నిర్మాణం బస్సులు మాత్రం శూన్యం

**- బస్సులు రావాలని ఉద్దేశంతో లక్షల రూపాయల స్థలాన్ని విరాళంగా ఇచ్చిన దాత.**

**- దాత ఇచ్చిన ఆశయం వృధా బస్సు ఎక్కాలంటే మూడు కిలోమీటర్లను నడవాల్సిందే**

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 12.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, ఈ బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన బస్టాండ్ ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. సుమారు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ బస్టాండ్‌కు ఉదయం మూడున్నర గంటలకు వచ్చే గుంటూరు బస్సు తప్ప ఇతర బస్సులు రావడం లేదు. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు పది వేల జనాభా ఉన్న ఈ బయ్యారం గ్రామంతో పాటు చుట్టుపక్కల మరో ఏడు గ్రామపంచాయతీలకు చెందిన సుమారు 15 వేల మంది ప్రజలు ఈ బస్టాండ్ పై ఆధారపడాల్సి ఉంది. గ్రామపంచాయతీ సమీపంలో ఆర్టీసీ అధికారులు బస్టాండ్‌ను నిర్మించినప్పటికీ ప్రస్తుతం అది ఉపయోగం లేకుండా మారింది. సుమారు 20 సంవత్సరాల క్రితం రహదారి సౌకర్యం లేకపోవడంతో బస్సులు నిలిపివేశారని స్థానికులు తెలిపారు. ప్రస్తుతం బస్టాండ్ వరకు డబుల్ రోడ్ ఏర్పాటు చేసినప్పటికీ బస్సులు మాత్రం అక్కడికి రాకపోవడం ఆశ్చర్యకరంగా మారింది. బస్టాండ్‌కు చేరుకోవాలంటే ప్రజలు సుమారు రెండు కిలోమీటర్లు నడవాల్సి వస్తోంది. అక్కడికి అప్పుడప్పుడు వరంగల్ డిపో బస్సులు తప్ప మరే బస్సులు రావడం లేదు. ఎక్కువగా ప్రయాణం చేయాలంటే బయ్యారం క్రాస్ రోడ్ వరకు వెళ్లాల్సి వస్తోంది. ఈ బస్టాండ్ నిర్మాణం కోసం గుండు సమ్మయ్య మరియు వారి కుటుంబ సభ్యులు లక్షల రూపాయల విలువైన స్థలాన్ని



విరాళంగా ఆర్టీసీ అధికారులకు ఇచ్చారు. అయితే ప్రస్తుతం ఆ స్థలం మరియు బస్టాండ్ వినియోగం లేకుండా ఉండటం బాధాకరమని గ్రామస్తులు అంటున్నారు. స్థలాన్ని రక్షించేందుకు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసినప్పటికీ బస్సులు నడపకపోవడం వల్ల ప్రజలకు ఉపయోగం లేకుండా పోయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న నేపథ్యంలో ఈ బయ్యారం బస్టాండ్‌కు కూడా బస్సులు నడపాలని స్థానికులు కోరుతున్నారు. వేలాది మంది ప్రయాణికులు క్రాస్ రోడ్డుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండడంతో ఆర్టీసీ అధికారులు స్పందించి ప్రతి బస్సు ఈ బయ్యారం బస్టాండ్‌కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలులో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం






**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 12,(తెలంగాణ పత్రిక)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలులో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో గల అమ్మ గార్డెన్స్‌లో గ్రామపంచాయతీ సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీ మేయర్/చైర్ పర్సన్ లు, డిప్యూటీ మేయర్/ వైస్ చైర్ పర్సన్ లు, కార్పొరేటర్లు/కౌన్సిలర్లకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి డి సి పి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం జరిగిందని, ఈ క్రమంలో విధులు, అధికారాలపై గ్రామపంచాయతీల సర్పంచ్లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, పంచాయితీ రాజ్ చట్టాలు వివరించడం జరిగిందని తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల పాటు ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా రాష్ట్రస్థాయిలలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ తదితర అంశాలపై కార్యాచరణ, సమాజ హిత అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అమలు చేయడంలో ప్రజా ప్రతినిధులు తీసుకోవలసిన చర్యల గురించి తెలుసుకోవాలని తెలిపారు. తెలంగాణ పంచాయతీరాజ్ & మున్సిపల్ యాక్ట్ ల గురించి ప్రజాప్రతినిధులకు సంక్షిప్తంగా వివరించడం జరుగుతుందని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధి దిశగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం మౌలిక వసతులు, విద్యుత్, త్రాగునీరు, మూత్రశాలలు, ప్రహరీ గోడ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా ఉపాధి హామీ క్రింద పనులు చేయడం జరిగిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ అభివృద్ధి పనులలో భాగస్వామ్యులను చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నట్లయితే క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో నెలకొన్న సామాజిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువత భవిష్యత్తు దృష్ట్యా మాదకద్రవ్యాల నిరోధకం, మద్యం వినియోగంపై ప్రజా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 2, 3 వార్డులలో 3, 4 రోజుల పాటు పారిశుధ్యం, త్రాగునీటి పైప్ లైన్ల మరమ్మత్తు, ఇతర పనులు చేపట్టడం జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను భాగస్వామ్యులను చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ నిరంతరాయంగా కొనసాగించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలలో ఒకసారి లబ్ధి పొందిన వారిని గుర్తించాలని, మరల లబ్ధిదారుల జాబితాలో వారి వివరాలు లేకుండా జాగ్రత్త వహించాలని, తద్వారా అర్హత గల మిగిలిన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుందని, ప్రభుత్వ లక్ష్యాలు విజయవంతం అవుతాయని తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ఒక్కరు రహదారి భద్రత నియమాలను పాటించే విధంగా ప్రజాప్రతినిధులు వారి పరిధిలో అవగాహన కల్పించాలని తెలిపారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటు చేయబడినందున మున్సిపల్ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు అవుతాయని, ఈ నిధులను సక్రమంగా వినియోగిస్తూ ప్రజా ప్రయోజనకర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. వేసవిలో ప్రజలకు నిరంతరం నీటిని సరఫరా చేసే విధంగా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు తమ పరిధిలో పకడ్బందీగా అమలు చేయాలని, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. విద్యుత్ దీపాల ఏర్పాటులో సౌర విద్యుత్ దీపాల ఏర్పాటుపై దృష్టి సారించాలని, తద్వారా విద్యుత్ వినియోగాన్ని నియంత్రించవచ్చని తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలులో ప్రజా ప్రతినిధుల విధులు, అధికారాలు తెలుసుకొని ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రజాసంక్షేమం ఉందిగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం అమలులో ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి శ్రీనివాసులు గారిని సన్మానించిన రాయచూర్ మాజీ ఎమ్మెల్యే





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)12/03/26

వడ్డేపల్లి మున్సిపాలిటీ పీఠం సింహం గుర్తు కైవసం చేసుకున్న సందర్భంగా వడ్డేపల్లి శ్రీనివాసులు రాయచూర్ మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డి మరియు వారి మిత్ర బృందం శాలువ మరియు పూలమాలతో సత్కరించి శుభకాంక్షలు తెలియజేశారు.

## నర్సంపేట పట్టణ అభివృద్ధి దొంతి మాధవరెడ్డి తోనే సాధ్యం టిపిసిసి సభ్యులు పెండం రామానంద్



నర్సంపేట మార్చి 12 తెలంగాణ పత్రిక

25వ వార్డులో పర్యటించి పారిశుద్ధం పనులను పర్యవేక్షించిన టిపిసిసి సభ్యులు పెండం రామానంద్ వార్డులో మున్సిపల్ సిబ్బంది చేత సైడ్ డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్తను & రోడ్డుకి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. మంచినీటి సౌకర్యం,వీధి దీపాల ఏర్పాటు, రోడ్డు మరమతులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడం ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడమే తమ లక్ష్యం అని తెలిపారు.నర్సంపేట మున్సిపాలిటీలో పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో నర్సంపేట పట్టణంలోని ప్రతి వార్డులోనీ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి,పారదర్శక పరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

## ఐసీసీ యూత్ ఆధ్వర్యంలో జమా మసీద్‌లో ఇఫ్తార్ విందు




గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 12

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని జామా మసీద్ లో గురువారం రోజున ఐసీసీ యూత్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జామా మసీద్ ఇమామ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ యాసీన్ రవుఫ్ పాషా మొహమ్మద్ నవీన్ అలీ మొహమ్మద్ మోయిజ్ ఖలీల్ రిజ్వాన్ ఖాన్ షైబాజ్ తబ్రేజ్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులు ఆన్ లైన్ లో మాత్రమే సిలిండర్ బుక్ చేసుకోవాలి

**– జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 12,(తెలంగాణ పత్రిక)

గ్యాస్ వినియోగదారులు ఆన్ లైన్లో మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్లో ఎల్ పి జి డీలర్లతో అత్యవసర సమావేశం నిర్వహించి గ్యాస్ కంపెనీల సేల్స్ అధికారులతో ఫోన్ ద్వారా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో గృహ అవసరాల కోసం వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీలు, గోదాముల వద్దకు వెళ్లకుండా ఆన్ లైన్ లో మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాలని తెలిపారు. గ్యాస్ బుకింగ్ సమయం సింగిల్ సిలిండర్ వారికి 25 రోజులు, డబుల్ సిలిండర్ వారికి 30 రోజుల వ్యవధి ఉంటుందని తెలిపారు. గ్యాస్ డెలివరీ చేసే సమయంలో వినియోగదారులు డెలివరీ బాయ్ కు ఓ టి పి చెప్పి సహకరించాలని, హోటల్, రెస్టారెంట్లలో వాణిజ్య సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లు ఉపయోగించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్యాస్ సిలిండర్ల విషయంలో ఎవరైనా కృత్రిమ కొరతను సృష్టించి, బ్లాక్ మార్కెట్ లో సిలిండర్లను విక్రయించాలని చూస్తే నిత్యవసరల సరుకుల చట్టం 1955 క్రింద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎల్ పి జి వినియోగదారులు కె వై సి తప్పనిసరిగా చేసుకోవాలని, గ్యాస్ ఏజెన్సీ ల వద్ద, ఆన్ లైన్, గ్యాస్ కంపెనీ అధికారిక వెబ్సైట్, యాప్ లో, గ్యాస్ సిలిండర్ పంపిణీ సమయంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వద్ద పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట మున్సిపాలిటీ చైర్పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్....

**– నర్సంపేట అభివృద్ధి ప్రదాత & నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం..**



నర్సంపేట మార్చి 12 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్ ఎస్ గార్డెన్స్ లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమానికి హాజరైన నర్సంపేట మున్సిపల్ చైర్పర్సన్ పెండం లక్ష్మీ రామానంద్ & వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా ,మున్సిపల్ కౌన్సిలర్స్.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ పెండం శ్రీలక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన లో భాగంగా నిర్వహిస్తున 99 రోజుల ప్రగతి ప్రణాళికను ప్రతి ఒక్కరం విజయవంతం చేయాలని కోరారు.. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పిలుపు మేరకు ప్రతిరోజు తాము మున్సిపల్ కౌన్సిలర్లతో తమ తమ వార్డుల్లో పర్యటించడం జరుగుతుందని.. వార్డుల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించుటకై నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు..ఎమ్మెల్యే సహకారంతో నర్సంపేట పట్టణాన్ని ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని.. అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్తామని అన్నారు.. అదేవిధంగా ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి..అనేక సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాలను, సేవలను ప్రజల వద్దకు నేరుగా తీసుకు వెళ్తామని క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని అన్నారు. 99 రోజుల కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్స్తో కలిసి సమన్వయంతో కార్యచరణను అమలు చేస్తూ విజయ వంతం చేస్తామని అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ మాదాసి రవి, ఎలకంటి విజయ్, అయూబ్ ఖాన్, పొన్నాల నరసింహ,ముత్తినేని వెంకన్న, భూక్య మాత్రు రాథోడ్,ఏపూరి శ్రీనివాస్,కొత్తకొండ మేఘన, కొంపెల్లి వీణ, వేముల సంధ్య,పొన్నాల మనిషా,దొంగల రజిత, చీకటి స్వరూప,ఇస్లావత్ రమా, శ్రీరామోజు రోజా,బాణాల ప్రసన్న,వేల్పుల శ్రీలత పాల్గొన్నారు..

# డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి





**– డీఎస్పీలు రవీందర్ రెడ్డి, పుష్పన్ కుమార్.**

తెలంగాణ పత్రిక ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి మార్చి 12.

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన డ్రగ్స్ రహిత తెలంగాణ, డ్రగ్స్ రహిత జనరేషన్, అనే బృహత్తర కార్యక్రమానికి తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని, తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ని పూర్తిగా నిర్మూలించేందుకు అందరం కృషి చేయాలని మణుగూరు డిఎస్పీ వంగా రవీందర్ రెడ్డి, ఈగల్ ఫోర్స్ డిఎస్పీ పుష్పన్ కుమార్ లు అన్నారు. గురువారం పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం, పినపాక, జానంపేట, దుగినేపల్లి గ్రామాలలో ఏడూళ్ల బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు ఎస్సై సురేష్ ల ఆధ్వర్యంలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించి, విద్యార్థులు యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మణుగూరు డిఎస్పీ వంగా రవీందర్ రెడ్డి, ఈగల్ ఫోర్స్ డిఎస్పీ పుష్పన్ కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనపై ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్టు వారు తెలిపారు. డ్రగ్స్ వినియోగం వలన ఆరోగ్యం, విద్య, కుటుంబ జీవితం,భవిష్యత్తు దెబ్బతింటాయని, యువత డ్రగ్స్ కు మరియు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. డ్రగ్స్ మాఫియా సిగిరెట్లు, చాక్లెట్ల రూపంలో విద్యార్థులు, యువతను లక్ష్యంగా చేసుకొని మత్తు పదార్థాలు అలవాటు చేసి వారిని తమ బానిసలుగా చేసుకుంటారని, వీటికి యువత విద్యార్థులు దూరంగా ఉండాలని కోరారు. డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలు వాడటం వలన మహిళలపై అఘాయిత్యాలు హత్యలు వంటి కేసులు పెరుగుతున్నాయని వీటిని నిర్మూలిం చేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. మీ సమీప ప్రాంతాలలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన డ్రగ్స్ వినియోగిస్తున్న సమీపంలోని పోలీసులకు సమాచారం అందించాలని 1908 వంటి హెల్ప్ లైన్లకు ఫోన్ చేసి తెలపాలని కోరారు. ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి వంటి మత్తుపదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఈగల్ ఫోర్స్ అనే ప్రత్యేక పోలీసు విభాగాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇప్పటికే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధిక మొత్తంలో అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని పట్టుకోవడం జరిగిందని తెలిపారు.అక్రమంగా గంజాయి వంటి మత్తు పదార్థాలు రవాణా చేస్తే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడమే కాకుండా వారి ఆస్తులను కూడా జప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. పిల్లల భద్రత, మహిళలపై వేధింపులు, మానవ అక్రమ రవాణా, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల దుష్పరిణామాలపై పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించి, మత్తు పదార్థాల నిర్మూలన పై ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏడిఏ తాతారావు, మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి, పినపాక తాసిల్దార్ గోంది గోపాలకృష్ణ, ఫారెస్ట్ డిఆర్ఓ వెంకటేశ్వరరావు. ఎంఈఓ నాగయ్య, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ దోహదం





**– జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 12 మార్చి

ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో పెద్ద ఆరోగ్య సమస్యగా ఉన్న సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మెదక్ జనరల్ ఆసుపత్రి లో హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 15 సంవత్సరాల లోపు బాలికలకు జనరల్ ఆసుపత్రి , ఏరియా ఆసుపత్రుల్లో హెచ్‌పివి వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ బాలికలందరికీ ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమం కాలంలో ఉచితంగా వ్యాక్సినేషన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బాలికల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రుల సమక్షంలోనే ఈ వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణం కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపడుతున్న ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీరామ్ ,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెదక్‌లో ఘనంగా ముగిసిన పోలీసు స్పోర్ట్స్ మీట్

**– క్రీడల్లో మెరిసిన పోలీసు సిబ్బంది**
**– పోలీసు సిబ్బంది ప్రతిభకు వేదికైన క్రీడలు**
**– మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 12 మార్చి



మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయం మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించిన జిల్లా పోలీసు క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా ముగిశాయని జిల్లా ఎస్పీ. డి.వి.శ్రీనివాస రావు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు విభాగాలకు చెందిన సిబ్బంది ఈ పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు. క్రీడల ద్వారా సిబ్బందిలో ఐక్యత, స్నేహభావం పెంపొందించడమే కాకుండా విధుల్లో ఉండే ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఈ పోటీలు ఎంతో ఉపయోగపడుతున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు. క్రికెట్ ఫైనల్ మ్యాచ్ వేస్లీ కళాశాల మైదానంలో డిఏఆర్ మెదక్ మరియు డీపీవో మెదక్ జట్ల మధ్య ఉత్కంఠభరితంగా జరిగిందని, ఈ మ్యాచ్‌లో డిఏఆర్ మెదక్ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి విజేతగా నిలిచింది. అలాగే కబడ్డీ పోటీలో డిఏఆర్ మెదక్ జట్టు మెదక్ డివిజన్‌పై విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. వాలీబాల్ పోటీలో కూడా డిఏఆర్ మెదక్ జట్టు తూప్రాన్ డివిజన్‌పై గెలిచి విజేతగా నిలిచింది. బ్యాడ్మింటన్ పోటీల్లో సింగిల్స్ విభాగంలో సత్యనారాయణ విజేతగా నిలవగా, సుధాకర్ రన్నర్‌గా నిలిచారు. డబుల్స్ విభాగంలో యాదగిరి, దీనకర్ జోడీ విజేతలుగా నిలవగా, ఆంజనేయులు, రమేష్ జోడీ రన్నర్స్‌గా నిలిచారు. అధికారుల విభాగంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ మరియు మెదక్ సీఐ మహేష్ జోడీ విజేతలుగా నిలిచారు. అధికారుల సింగిల్స్ విభాగంలో మెదక్ సీఐ మహేష్ విజేతగా నిలవగా, ఆర్ఎస్ఐ సుభాష్ రన్నర్‌గా నిలిచారు. మహిళల విభాగంలో నిర్వహించిన పోటీల్లో తేజస్విని, దేవిభాయి విజేతలుగా నిలవగా, సరిత, కవిత రన్నర్స్‌గా నిలిచారు. మహిళల సింగిల్స్ విభాగంలో మౌనిక విజేతగా నిలవగా, పూజ రన్నర్‌గా నిలిచింది. అథ్లెటిక్స్ పోటీల్లో విజయం సాధించిన సిబ్బందికి జిల్లా ఎస్పీ గారు ట్రోఫీలు, మెడల్స్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది విధుల్లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంచడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. రోజువారీ విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించుకోవడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ విభాగాలకు చెందిన పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని క్రీడాస్ఫూర్తితో పోటీ పడటం అభినందనీయమని అన్నారు. మెదక్ జిల్లా నుండి పలువురు సిబ్బంది జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం గర్వకారణమని పేర్కొన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది సిబ్బంది జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లా పేరును మరింత ఉన్నతంగా నిలపాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా పోలీసు సిబ్బందికి ఇలాంటి క్రీడా కార్యక్రమాలను మరింతగా నిర్వహిస్తూ వారిని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, శుభష్ చంద్ర బోస్, రంగనాథ్, సీఐలు జార్జ్, కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, మహేష్, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల,పట్టణాల అభివృద్దే దేశ అభివృద్ధి





**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 12 మార్చి

గ్రామాల పట్టణాల అభివృద్ధి దేశ అభివృద్ధిని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రెండవ సెషన్ లో మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు ,సర్పంచులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. గ్రామాల పట్టణాల అభివృద్ధి దేశ అభివృద్ధిని, వాటి అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు నిరంతరం పని చేయాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య మాట్లాడుతూ.. గ్రామాలు పచ్చదరంగా మారాలన్నారు. మొక్కల పెంపకం ,ఆర్థిక వనరులను సమకూర్చుకొని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. వైద్యాధికారి శ్రీరామ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలను సమన్వయం చేసుకొని ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డి సి హెచ్ శివ దయాల్ మాట్లాడుతూ.. ప్రజలందరికీ అంటువ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో పౌష్టికాహారం లోపం గుర్తించి, పౌష్టికార లోపాన్ని శాశ్వతంగా తొలగించాలన్నారు. వివిధ పోషకాహారాలు ఉన్న ఆహారాన్ని ప్రజలు తీసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని నిరంతరం ఫాగింగ్ చేయాలని, మురుగు కాలువల శుభ్రత చేపట్టాలన్నారు. వర్షాకాలానికి ముందస్తు చర్యలు తీసుకొని పట్టణ ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. డిఆర్ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలందరికీ పెన్షన్లు ,ఉపాధి హామీ, మహిళల సంరక్షణ, స్వయం సహాయక బృందాల పర్యవేక్షణ చేపట్టాలన్నారు. జిల్లా విద్యాధికారి విజయ మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. పాఠ్యపుస్తకాల పంపిణీ, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, తరగతులు నిర్వహణను సక్రమంగా నిర్వహించేలా చూడాలన్నారు.అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగస్వామ్యులు కావాలి



**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 12, తెలంగాణ పత్రిక

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యులు భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. లిప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలిలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం తంగళ్ళపల్లి మండలం జిల్లెలలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక ఐదు దశలో కార్యక్రమాలు ఉన్నాయని వెల్లడించారు .ఏప్రిల్ 2వ తేదీన మొదటి దశలో భాగంగా గ్రామ సభలు నిర్వహిస్తారని, రెండో దశలో ఏప్రిల్ 16వ తేదీన మండల స్థాయిలో కార్యక్రమాలు, మూడో దశలో మే 2వ తేదీన నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు, నాలుగు దశలో మే 22వ తేదీన జిల్లా స్థాయిలో విస్తృత కార్యక్రమాలు, ఐదో దశలో జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించనున్నారని వివరించారు.

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక**

పై సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 3వ తేదీన ప్రకటించారని, 6వ తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, విప్, ఎమ్మెల్యేల సమక్షంలో 99 రోజుల కార్యాచరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారని తెలిపారు. జిల్లాలో ఇప్పటిదాకా ఇందిరమ్మ ఇళ్లు 573 పూర్తి అయ్యాయని, మిగితా ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. 3 లక్షల 91 వేల సిలిండర్లు 500 కే సరఫరా చేసామని, 46,492 మంది రైతులకు రూ.370 కోట్ల 75 లక్షల రుణ మాఫీ ప్రభుత్వం చేసిందని, లక్ష 26వేల మంది రైతులకు రైతు భరోసా అందించిందని, 22వేల 554 నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, వివిధ గృహ జ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం, ఇతర సంక్షేమ పథకాలతో లబ్ది పొందుతున్నారని తెలిపారు. ప్రజా పాలనలో రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థలు కీలకమని వివరించారు. ప్రభుత్వ పథకాల అమలు, ప్రభుత్వ పాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. ప్రజలకు కావలసిన వసతులు, ఇతర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. 99 రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీలో నిత్యం పారిశుద్య పనులు, రోడ్లు, మురుగు కాలువలు శుభ్రం చేయించాలని సూచించారు. ఇంటి పన్ను, ఇతర పన్నులు వసూలు చేయించాలని తెలిపారు. చెత్తను సేకరించి, తడి, పొడి చెత్తగా వేరు చేయాలని, సెగ్రిగేషన్ షెడ్లు పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అన్ని కార్యక్రమాలపై తమ గ్రామం, మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో సమాచారం చేరవేయాలని, ఆయా కార్యక్రమాల్లో భాగస్వామ్యులు అయి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాల భవనాల నిర్మాణాల్లో వేగం పెంచాలని, జూన్ 2వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.తమ పరిధిలోని విద్యాలయాలు, హాస్టల్ లలో పారిశుధ్య పనులు చేయించాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతుందా అని పరిశీలించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషకాహారం లోపం ఉన్న పిల్లలను గుర్తించాలని, వారికి సంక్షేమ శాఖ ద్వారా పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. రైతులు ఒకే పంటను సాగు చేయకుండా చూడాలని, ఇతర వాణిజ్య పంటల సాగును ప్రోత్సహించాలని, పంటల వైవిధ్యాన్ని కొనసాగించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు తమ పదవి కాలంలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని, అర్హులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని సూచించారు.గ్రామ సభల సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. గత ఏడాది కాలంలో వివిధ నేరాల్లో 700 మంది మరణించారని, రోడ్డు ప్రమాదాల్లో 7వేల మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనదారులు ప్రధానంగా హెల్మెట్ లేకుండా వెళ్తుండడంతో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. హెల్మెట్ ధరించాలని, వాహనం ఎక్కినప్పటి నుంచి కింద దిగే వరకూ సెల్ ఫోన్ వినియోగించవద్దని సూచించారు. ఎక్కువ ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే అవుతున్నాయని తెలిపారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. కార్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సైకిల్ నడిపే పిల్లలు దానికి వాడే హెల్మెట్ వినియోగించాలని తెలిపారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్ చేయవద్దని సూచించారు. రోడ్డు ప్రమాద క్షతగాత్రులను మొదటి గంటలో ఆసుపత్రికి తీసుకు వెళ్లి వైద్య సహాయం అందించే వారికి ప్రభుత్వం రహవీర్ కింద రూ. 25 వేల సహాయాన్ని అందిస్తుందని, రోడ్డు ప్రమాద బాదితులను ఆసుపత్రిలో రూ.1 లక్ష 50 వేల వైద్యం పొందే సదుపాయం ఉందని వెల్లడించారు. వివిధ శాఖల షెడ్యూల్, కార్యక్రమాల వివరాలను ఆయా శాఖల అధికారులు వివరించారు. పురపాలక, పట్టణాభివృద్ధి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, అలాగే అన్ని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మార్చి 6 వ తేదీ నుండి మార్చి 15 వ తేదీ వరకు పారిశుధ్య పనులు, పెండింగ్ ఫైళ్లు పరిష్కార కార్యక్రమం నిర్వహించబడుతుంది.

**ఆరోగ్యం**

వైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశు అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 వ తేదీ నుండి ఏప్రిల్ 11 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

**అరైవ్ అలైవ్**

హోం శాఖ, రవాణా శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 13 వ తేదీ నుండి ఏప్రిల్ 18 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

సంక్షేమం

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, హౌసింగ్ శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 వ తేదీ నుండి ఏప్రిల్ 26 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

**శిశు భద్రత, రక్షణ "డ్రగ్స్‌కు నో చెప్పండి"**

వైద్య ఆరోగ్య శాఖ, మహిళా, శిశు అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏప్రిల్ 27 వ తేదీ నుండి మే 2 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

**వ్యవసాయం**

వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, ఇంధన శాఖల ఆధ్వర్యంలో మే 4 వ తేదీ నుండి మే 10 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

**విద్య**

విద్యాశాఖ ఆధ్వర్యంలో మే 11 వ తేదీ నుండి మే 16 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

**యువజన, క్రీడలు**

యువజన వ్యవహారాలు, పర్యాటక, క్రీడా శాఖల ఆధ్వర్యంలో మే 18 వ తేదీ నుండి మే 23 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

**మహిళలు**

మహిళా, శిశు అభివృద్ధి శాఖ, సెర్ప్ / మెప్మా ఆధ్వర్యంలో మే 25 వ తేదీ నుండి మే 30 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

**పర్యావరణం**

అటవీ, పర్యావరణ, విజ్ఞాన సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో జూన్ 1 వ తేదీ నుండి జూన్ 12 వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. తమ శాఖల పరిధిలో అమలు అవుతున్న సంక్షేమ పథకాల వివరాలు, అర్హతలు ఇతర వివరాలను వెల్లడించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా వైద్య అధికారి రజిత, మున్సిపల్ చైర్మన్లు రాజు, కళ, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, పంచాయతీ అధికారి షరీఫ్నుద్దిన్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ సునీత దేవి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, గ్రామ సర్పంచ్ దుబ్బాక రజిత తదితరులు పాల్గొన్నారు.

# వెలుబెల్లి క్రాస్ రోడ్డు వద్ద ఘోర ప్రమాదం

**- ప్రధానోపాధ్యాయుడు ఆనందరావుకు తీవ్ర గాయాలు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చ్ 12. తెలంగాణ పత్రిక ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వేలుబెల్లి క్రాస్ రోడ్డు సమీపంలో రెండు బైక్‌లు బలంగా ఢీకొన్న ఘటనలో శ్రీ ఉపాధ్యాయుడు తీవ్రంగా గాయ పడ్డారు. గంగారం మండలం తిరుమ లగండి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కల్తీ ఆనందరావు, తన విధులను ముగించుకుని బైక్ పై ఇంటికి బయలుదేరారు. వేలుబెల్లి క్రాస్ రోడ్డు సమీపానికి చేరుకోగానే, ఎదురుగా వస్తున్న ఒక పల్సర్ బైక్ అతివేగంగా వచ్చి అదుపుతప్పి ఆనందరావు ప్రయాణిస్తున్న బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆనందరావు కాలు రెండు చోట్ల విరిగిపోయింది. శరీరానికి ఇతర ప్రాంతాల్లో కూడా తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి, ఆయన్ని మెరుగైన చికిత్స నిమిత్తం నర్సంపేట ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# త్రాగునీటి సమస్యను పరిష్కరించిన వార్డు సభ్యులు



భిక్కనూరు మార్చి 12 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు గాజులపేట కాలనీలో తొమ్మిదో వార్డులో త్రాగునీటి సమస్యకు పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు, వార్డు సభ్యుడు గజ్జె వేణు ఆధ్వర్యంలో బోరు మోటర్ ప్రారంభించారు, ఈ క్రమంలో వార్డు సభ్యులు కర్రోళ్ల రాజు, సురేష్ గౌడ్, కాలనీ వాసులు బండి సత్యం, బాలరాజు, రాజు, ఆర్ టి ఐ ప్రతినిధి గంగల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్తో పెంకుటిల్లు దగ్ధం

**- భారీ ఆస్తి నష్టం సంభవించింది**



కామారెడ్డి, మార్చి 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాసదాశివనగర్ మండలం తిర్మన్ పల్లి గ్రామంలో గురువారం ప్రమాదవశాత్తు పెంకుటిల్లు దగ్ధమైంది. ఈ సంఘటనలో 20 తులాల బంగారం కాలి ముద్దయింది వెండి సైతం ముద్దగా మారింది ఈ సంఘటన తో భారీ ఆస్తి నష్టం సంభవించిందని బాధితులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంగ్రామానికి చెందిన సున్నపు రాజుకు చెందిన ఇంట్లో గురువారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇంట్లో మంటలను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే పోలీసులు గ్రామానికి చేరుకుని ఇంట్లో ఉన్న ఓ వృద్ధురాలు, మరొక వ్యక్తిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. అగ్నిమాపక శకటాన్ని రప్పించి గ్రామస్థుల సహకారంతో చుట్టుపక్కల ఇళ్లకు మంటలు వ్యాపించ కుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

**కాలిబూడిదైన సామాగ్రి**

ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఇంటి పైకప్పు పూర్తిగా కాలిపోయింది. ఇంట్లోకి మంటలు వ్యాపించడంతో ఇంట్లో ఉన్న సామాగ్రి కాలిబూడిదయ్యాయి. ఇంట్లో దాచిన 20 తులాల బంగారు ఆభరణాలు కాలి ముద్దగా మారాయి. వెండి కూడా ఒకచోట ముద్దలుగా మారిపోయింది. రెండు తులాల గుండ్లు, మరొక 10 తులాల వెండి లభించడం లేదని బాధితులు తెలిపారు. షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. అయితే ఇంట్లో మంటలకు అన్నీ కాలిపోయినా పూజ గదిలో ఉన్న సత్యనారాయణ స్వామి విగ్రహం మాత్రం భద్రంగా ఉందన్నారు. 20 తులాల బంగారు ఆభరణాలు వెండి అభరణాలు ఖాళీ ముద్దలుగా మారాయని బాధితులు విలపిస్తూ తెలిపారు. కుటుంబీకుల బట్టలు అన్ని కాలి బూడిద అయ్యాయి.

## డిసిసి ని కలిసిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కోఆర్డినేటర్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)12/03/26

జోగులాంబ గద్వాల జిల్లా లో ప్రజా బంగ్లా లో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కోఆర్డినేటర్ ఛత్రి నాయక్ గారు మరియు వారి మిత్ర బృందం రాజీవ్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## శంషాబాద్‌లో లిమ్స్ న్యూరో, కార్డియాలజీ హాస్పిటల్ ను ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



రాజేంద్రనగర్ ప్రతినిధి ,మార్చి 12: తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లిమ్స్ న్యూరో కార్డియాలజీ హాస్పిటల్‌ను రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క గురువారం నాడు ప్రారంభించారు.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శంషాబాద్ షాద్నగర్ మహేశ్వరం ప్రాంతాల రాజకీయ నాయకులు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..లిమ్స్ ఆసుపత్రి యజమాని డాక్టర్ రామరాజు ఆహ్వానం మేరకు పలువురు ప్రముఖులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా నాణ్యమైన వైద్యాన్ని అందించి వైద్య సేవలో భాగస్వాములు కావాలని పేద ప్రజలకు ధరలు అందుబాటులో ఉండే విధంగా చూసు కోవాలని పలువురు ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు.ఈ సందర్భంగా పలువురికి యాజమాన్యం ఘనంగా సన్మాన సత్కారాలు చేసింది.

## జాతీయస్థాయి పాటల పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం



మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 12:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జాతీయస్థాయి పాటల పోటీలలో గెలుపొందిన విజేతలకు నిర్వాహకులు పరిమి రామావతారం పులి కృష్ణమూర్తి లక్ష్మీనారాయణ శర్మ శ్రీనివాస్ లు విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయస్థాయిలో వివిధ రాష్ట్రాల నుంచి గాయనీ గాయకులు పాల్గొన్నారు. ప్రథమ బహుమతి కాట్రవత్ సరస్వతి మిర్యాలగూడ 5000 ద్వితీయ బహుమతి ఎస్.కె.అబ్దుల్ ఘని గుత్తికొండ (4000), తృతీయ బహుమతి ఏ వెంకటరామయ్య మిర్యాలగూడ (3000 ), కన్సోలేషన్ బహుమతులు దాసి సుదర్శన్ సహచరి స్వతంత్ర చేతుల మీదుగా ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున జి బాలాజీ వరంగల్, హేనా గ్రేస్ వెంకన్నగూడెం, సిహెచ్ మౌనిక ముకుందాపురం, దండ మహేందర్ కేతపల్లి, మాణిక్య నరసింహారావు గెలుచుకున్నారు. కార్యక్రమం లో పాటల కన్వీనర్స్ ఆచంట శైలజ, రేవూరి ప్రతాప్, కందుకూరి సుదర్శన్, సిరిసన వాడ సత్యనారాయణ, ఆదిమల్ల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు అవగాహన





- కామారెడ్డి ఏ.ఎస్.పి చైతన్య రెడ్డి

కామారెడ్డి, మార్చి 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడానికి కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతిలో గురువారంప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా యువతలో రోడ్డు ప్రమాదాల నివారణా, ప్రమాదాలు తగ్గించడానికి, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించడంలో గ్రామ సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలని, ప్రతి యువత రోడ్డు ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించడం, వేగాన్ని నియంత్రించడం, మొబైల్ ఫోన్ వాడకపోవడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్‌లు స్థానికంగా యువత కోసం అవగాహన శిబిరాలు నిర్వహించడానికి, స్కూల్‌లలో, అంగన్‌వాడీ కేంద్రాల్లో, యువకేంద్రాలలో రోడ్డు భద్రతా సెంటర్లలో ట్రైనింగ్‌ను పర్యవేక్షించాల్సిన బాధ్యతను తీసుకోవాలని, ఈ కార్యక్రమం ద్వారా యువత రోడ్డు ప్రమాదాల నుండి స్వయంగా రక్షణ తీసుకోవడం, సురక్షితంగా ప్రయాణించడం కోసం అవగాహన పెంపొందించడం లక్ష్యం గా ముందుకు సాగాలని తెలిపారు.

# పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం



- కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, మార్చి 12, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా గురువారం పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఈ నెల 14 వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పరీక్షలు విద్యార్థులు , అధికారులు కోసం సూచనలు జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ఈ సంవత్సరం 14.03.2026 నుండి 16.04.2026 వరకు మొత్తం 65 రెగ్యులర్ సెంటర్లలో జరుగనున్నాయి. మొత్తం 13,154 విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతారు.

ప్రధాన సూచనలు:

పరీక్షా అధికారులు:

చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్టుమెంటల్ అధికారులు 65, ఇన్విజిలేటర్లు 739, పరీక్షా సమయం: ఉదయం 09:30 AM నుండి 12:30 PM వరకు. విద్యార్థులు తమ కేటాయించిన కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరాలి.

హాల్ టికెట్:

అధికారిక వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు: www.bse.telangana.gov.in పరీక్షా కేంద్రానికి హాల్ టికెట్, రైటింగ్ ప్యాడ్, పెన్స్, పెన్సిల్స్ మాత్రమే తీసుకెళ్ళాలి.

నిషేధిత వస్తువులు:

సెల్ ఫోన్లు, పేజర్లు, క్యాల్క్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, పాఠ్యపుస్తకాలు, ప్రింటెడ్ మెటీరియల్స్, నకలులు నేరుగా కేంద్రానికి తీసుకురావడం అనుమతించబడదు.

పరీక్షా వ్యవహారం:

విద్యార్థులు పరీక్ష సమయంలో కేంద్రం నుంచి బయటకు వెళ్ళకూడదు, సమాధాన పత్రం పూర్తయినప్పటికీ, కేటాయించిన సమయం ముగిసే వరకు హాల్ లో ఉండాలి. హాల్ టికెట్ లేదా ఓఎంఆర్షీట్ లో ఏవైనా తప్పులు ఉంటే, ఇన్విజిలేటర్ లేదా చీఫ్ సూపరింటెండెంట్ కి వెంటనే తెలియచేయాలి.

కంట్రోల్ రూమ్:

24 గంటల పాటు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 9959670118 కు కాల్ చేసి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.

## విబిజి రాంజీ బిల్లు రద్దు చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి



- వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు

వేములపల్లి మార్చి12( తెలంగాణ పత్రిక):-

ఉపాధి కూలీల శ్రమను దోపిడీ చేస్తున్న వి బి జి రాంజీ బిల్లు రద్దు చేసి గతంలో ఉన్న గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం రోజున వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడుతూ చేసిన పనులకు వారం వారం వేతనాలు చెల్లించాలని చట్టంలో ఉన్నగత నాలుగు వారాలుగా పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు అందలేదని వెంటనే ఇవ్వాలని, పని ప్రదేశాలలో భూమి గట్టిగా ఉండటం వల్ల కూలి గిట్టుబాటు కావట్లేదు తెలిపారు. ఉపాధి కార్మికుల పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని అలాగే చట్టం లేకుండా చేసే దురుద్దేశాన్ని తిప్పి కొట్టాలని కూలీలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జాతీయ ఉపాధి హామీ చట్టంలో కార్మికుల సంక్షేమం కోసం ఉన్నటువంటి సౌకర్యాలను ఈ వీబీజీ రాం జి చట్టంలో పూర్తిగా తొలగించి కార్మికులకు నష్టం చేస్తుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం 90% నిదలు కేటాయించింది కొత్తగా బిజెపి చేసిన చట్టంలో 90% నిధులు నుండి 60% కుదించింది .మిగతా 40% నిధులు ఆయా రాష్ట్రాలు భరించాలని చెప్పి ఉపాధి కల్పించే బాధ్యతనుండి క్రమంగా బీజేపీ ప్రభుత్వం తప్పుకుంటుంది అన్నారు. పది సంవత్సరాలుగా ఉపాది కూలీలకు బడ్జెట్లో కోతలు విధించుకుంటూ వస్తుంది. లక్షల కోట్ల రూపాయలు దేశలోని బడా కార్పొరేట్ సంస్థలకి రాయితి ఇస్తు పదేమి చట్టానికి కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించడం అన్యాయమని అన్నారు సంవత్సరానికి 125 రోజులు పని కల్పిస్తున్నామని ప్రజల్ని మోసం చేస్తుందన్నారు. 95 వేల కోట్లతో 42 కోట్ల మంది ఉపాధి కార్మికులకు ప్రభుత్వం ఏ విధంగా 125 రోజులు పని కనిపిస్తుందని ప్రశ్నించారు? 125 రోజులు పనికి కల్పించాలంటే 3,50, లక్షల కోట్ల రూపాయల నిధులు అవసరం ఉంటుందని కానీ కేంద్ర ప్రభుత్వం 95 వేల కోట్లు మాత్రమే బడ్జెట్లో నిధులు కేటాయించిందని తెలియజేశారు గతంలో సంవత్సరంలో ఎప్పుడైనా వంద రోజులు పని చేసుకునే అవకాశం కూలీలకు ఉండేది. ఈసారి అధికారికంగానే 60 రోజులపాటు ఉపాధిహామీ పనులు బంద్ చేయాలని చట్టంలో పేర్కొంది. గతంలో లో కార్మికుల సంక్షేమం కోసం పని ప్రదేశాలలో నీడకొసం టెంటు, త్రాగునీరు, మెడికల్ కిట్లు, మూడు కిలోమీటర్ల పై దూరంలో పనులు చేస్తే ట్రాన్స్పోర్ట్ చార్జీలు, పనిముట్లు తదితర సౌకర్యాలు ఉండేవి, ఈ కొత్త చట్టంలో ఈ సౌకర్యాలని తొలగించిందని తెలిపారు. వి బి జిరాంజీ చట్టాన్ని రద్దు చేసే వరకు కార్మికులంతా కలిసి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జిల్లా అధికార యంత్రం వెంటనే పెండింగ్లో ఉన్న కూలీ డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య సహాయ కార్యదర్శి సుకన్య శెట్టిపాలెం గ్రామ అధ్యక్షురాలు బంటు లావణ్య కార్యదర్శి నక్క భవాని ఉపాధ్యక్షులు బంటు నీలమ్మ సహయ కార్యదర్శి నక్క సైదమ్మ సంఘ నాయకులు బంధారి లింగమ్మ .వీరమ్మ ఆగ్రమాణి మంగమ్మ ఆంధారి సైదమ్మ బంటు నాగమణి నక్క వీరమ్మ తదితగులు పాల్గొన్నారు.

## నిర్మల్ పట్టణ ప్రాంతంలో రోడ్డు ప్రమాదం నుజ్జయిన రెండు కార్లు



నిర్మల్ జిల్లా తెలంగాణ పత్రిక మార్చ్ 12

నిర్మల్ జిల్లా: జిల్లా కేంద్రంలోని సోఫీ నగర్ ప్రాంతంలో రోడ్డు ప్రమాదం. నిజామాబాద్ నుంచి నిర్మల్ వైపుగా వస్తున్న కారుకు ఎదురుగా రాంగ్ రూట్లో వస్తున్న ఏర్టిగా కారును ఢీకొనగా జరిగిన ప్రమాదం. ఆకస్మాత్తుగా మొదటి కారు బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వచ్చే మరో రెండు వాహనాల ఢీకొనగా నుజ్జు నుజ్జైన కార్లు.కార్లలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయినట్లు స్థానికుల ద్వారా సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143